రిపోర్టర్లు కావలెను
తొలి సమయం
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.
తెలుగు రాష్ట్రాలలో సంచలనాలు సృష్టిస్తున్న 'తొలి సమయం' మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పిస్తోంది. రిపోర్టర్లు కావాలి.
ఇంకెందుకు ఆలస్యం...
9000689544, 7569944360 నంబర్లకు వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.

దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం! గమనం!!

సంపుటి : 02 సంచిక : 263 సోమవారం 06-10-2025 ఎడిటర్ వేముల అయోధ్య రాములు పేజీలు : 6 వెల : 5/-

## మోదీ, రేవంత్.. 'బడే భాయ్, చోటా భాయ్': హరీశ్ రావు

- తెలంగాణను మోసం చేయడంలో బీజేపీ, కాంగ్రెస్ ఒక్కటేనని విమర్శ
- కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి మొండిచెయ్యి చూపారని ఆరోపణ
- తెలంగాణకు బీఆర్ఎస్ మాత్రమే శ్రీరామరక్ష అని స్పష్టం



**హైదరాబాద్:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇద్దరూ 'బడే భాయ్, చోటా భాయ్' అని, తెలంగాణ ప్రజలను మోసం చేయడంలో వారిద్దరిదీ ఒకే తీరని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఒకరిది మోసపు చరిత్ర అయితే, మరొకరిది ద్రోహపు చరిత్ర అని, ఈ రెండు పార్టీలు తెలంగాణ పాలిట శత్రువులని ఆయన తీవ్రస్థాయిలో విమర్శించారు. జహీరాబాద్ నియోజకవర్గానికి చెందిన పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు హరీశ్ రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలపై నిప్పులు

మిగతా 2లో

## దగ్గు మందు వాడకంపై రాష్ట్రాలకు కేంద్రం కీలక ఆదేశాలు

- మధ్యప్రదేశ్‌లో చిన్నారుల మృతితో దగ్గు మందులపై కలకలం
- 'కోల్డ్రిఫ్' అనే సిరప్‌లో ప్రమాదకర రసాయనం గుర్తింపు
- తమిళనాడులోని తయారీ యూనిట్ లైసెన్సు రద్దుకు సిఫార్సు



దేశవ్యాప్తంగా పిల్లలకు వాడే దగ్గు మందుల నాణ్యత, వినియోగంపై తీవ్ర ఆందోళనలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. పిల్లలకు దగ్గు మందులను విచక్షణారహితంగా వాడొద్దని, ఈ విషయంలో కఠిన నిబంధనలు పాటించాలని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు ఆదివారం కీలక ఆదేశాలు జారీ చేసింది. చాలా వరకు దగ్గులు వాటంతట అవే తగ్గిపోతాయని, వాటికి మందులు అవసరం లేదని స్పష్టం చేసింది. మధ్యప్రదేశ్‌లోని ఛింద్వారా జిల్లాలో కలుషిత దగ్గు మందు కారణంగా కొందరు చిన్నారులు మరణించారన్న వార్తల నేపథ్యంలో కేంద్ర ఆరోగ్య శాఖ ఈ

మిగతా 2లో




హైదరాబాద్: స్థానిక సంస్థల ఎన్నికలకు షెడ్యూల్ వచ్చిందంటే చాలు.. గ్రామాల్లో ఆ జోషే వేరు! అప్పటి వరకూ ప్రశాంతంగా ఉన్న వాతావరణం ఒక్కసారిగా వేడెక్కుతుంది. ప్రజలు కూడా పార్టీల వారీగా గ్రూపులు కడతారు! ఖర్చు విషయంలో ఆశావహులు తగ్గేదే లేదన్నట్లు పెడుతుంటారు. షెడ్యూల్ వచ్చినప్పటి నుంచి ఎన్నికల తంతు పూర్తయ్యే వరకు అస్సలు వెనుకాడరు. కానీ, ఈసారి పరిస్థితులు ఇందుకు కొంత భిన్నంగా ఉన్నాయి. ఆశావహులు.. తమకే టికెట్ వస్తుందని అనుకుంటున్నవారు.. అభ్యర్థి తానేనని కొంతవరకూ ఖరారైన వారిలోనూ ఒక రకమైన డైలమా కనబడుతోంది. ఖర్చు విషయంలో ఆచితూచి అడుగులు వేస్తున్నారు. నిజానికి, షెడ్యూల్ విడుదలైన తర్వాత దసరా రావడంతో రాజకీయ దావత్‌లు ఎక్కువగా ఉంటాయని అంతా భావించారు. కానీ, ఈసారి కొన్నిచోట్ల దావత్‌లు గట్టిగా జరిగితే.. మరికొన్నిచోట్ల 'ఇంకా సమయం ఉందిగా' అనే మాటతో సరిపెట్టేశారు. ఇందుకు కారణం.. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి రాష్ట్రంలో రిజర్వేషన్లు మారడం, సుప్రీం కోర్టు, హైకోర్టుల్లో పిటిషన్లు దాఖలు కావడం.. రెండు, మూడ్రోజుల్లో వాటిపై విచారణలు ఉండడమే. విచారణల తర్వాత కోర్టులు ఏం తీర్పునిస్తాయో చూసి, ముందుకెళ్తే బాగుంటుందని నాయకులు భావిస్తున్నారు. ఈ కారణంగానే స్థానిక సంస్థల ఎన్నికల్లో జోష్ కనబడడం లేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. నిజానికి, రిజర్వేషన్లు మారడంతో తమకే టికెట్ వస్తుందనుకున్న వారికి నిరాశ ఎదురైంది. వాళ్లు చప్పుడు చేయడం లేదు. రిజర్వేషన్ల మార్పుతో టికెట్ తమకే వస్తుందనుకుంటున్న వారు కూడా కోర్టు విచారణల నేపథ్యంలో అడుగు ముందుకు వేయడం లేదు. ఖర్చు పెట్టకపోతే ఓటర్లు ఎటువైపు వెళ్తారోననే ఆందోళన ఒకవైపు.. ఇప్పుడే ఖర్చు చేస్తే కోర్టుల్లో తీర్పు వచ్చాక పరిస్థితి ఏమిటోననే భయం మరోవైపు వెన్నాడుతున్నాయి. ఓటర్లు తమవైపు చూస్తున్నారని, కోర్టు తీర్పుల్లో ఏం జరుగుతుంది? ఖర్చు చేయాలా వద్దా!? అంటూ పార్టీ కార్యాలయాలకు ప్రశ్నలు ఎదురవుతున్నాయని ఓ రాజకీయ పార్టీకి చెందిన నాయకుడొకరు చెప్పారు. కొన్నిచోట్ల మాత్రం ఓటర్లు చేజారిపోకుండా ఉండేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.

- స్థానిక ఎన్నికలు జరుగుతాయా.. లేదా.. ?
- ఖర్చుపై ఆశావహుల డైలమా
- అత్యధిక చోట్ల దసరా దావత్‌లకూ దూరమే
- కొన్నిచోట్ల కోర్టు తీర్పు తర్వాత ఇస్తామని హామీ
- కోర్టుల్లో పిటిషన్లు దాఖలు కావడమే కారణం
- ఏం జరుగుతుందో తెలియక ఆచితూచి అడుగులు
- షెడ్యూలు వచ్చినా కనిపించని 'లోకల్ జోష్'
- మరోవైపు.. సిద్ధమవుతున్న అభ్యర్థుల జాబితాలు
- ఏకగ్రీవం చేసుకునేందుకు కొన్నిచోట్ల యత్నాలు



## కుండపోత వర్షాలు..

- డార్జిలింగ్ లో 20 మంది మృతి
- చిక్కుకున్న వేలాది మంది పర్యాటకులు
- పరిస్థితిపై బెంగాల్ సిఎం మమత సమీక్ష
- సహాయక చర్యలకు నేడు పర్యటన
- ప్రధాని మోడీ స్పందన .. సానుభూతి

పశ్చిమ బెంగాల్‌లోని డార్జిలింగ్ భారీ వర్షాలు, కొండచరియల భారీ పతనంతో ఆదివారం అతలాకుతలం అయింది. పగబట్టిన ప్రకృతి వైపరీత్యాల దుర్ఘటనలలో 20 మంది మృతిచెందారు. పలువురు కొండచరియలు విరిగిపడ్డ ఘటనలలో గాయపడ్డారు. రాత్రి నుంచి వదలకుండా కురుస్తోన్న భారీ వర్షాలతో జనజీవితం స్తంభించింది. బెంగాల్ ఉత్తర ప్రాంతంలోని మిరిక్, డార్జిలింగ్ పర్వత ప్రాంతాలు బాగా దెబ్బతిన్నాయి. భారీ వర్షాలతో ఈ ప్రాంతాలలో పలు చోట్ల ఫక్కా ఇళ్లు కూడా పేకమేడలుగా కూలాయి. చాలా వరకూ నీటి ఉధృతికి కొట్టుకుపోయాయి. అనేక చోట్ల రహదారులు గుంతలు పడ్డాయి. దీనితో మారుమూల ప్రాంతాలకు ప్రత్యేకించి అక్కడి పర్యాటక స్థలాలకు రాకపోకలు నిలిచిపోయాయని అధికారులు ఆదివారం మధ్యాహ్నం తెలిపారు. జిల్లా అధికార యంత్రాంగం, ఎన్‌డిఆర్ఎఫ్ దళాలు రంగంలోకి దిగాయి. సహాయక చర్యలను ముమ్మరం చేశారు. ఎక్కువగా సర్సాలీ,

మిగతా 2లో



## నాలుగు రోజులు కుండపోతే

- తెలంగాణలో 24 గంటల్లో భారీ వర్షాలు..
- 16 జిల్లాలకు ఎల్లో అలర్ట్
- ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడతాయన్న వాతావరణశాఖ
- దక్షిణ ద్వీపకల్పంపై ల అల్పపీడనమే వర్షాలకు కారణం

2లో

## డిజిటల్ ప్రపంచంలో మహిళలు అప్రమత్తంగా ఉండాలి: సీపీ సజ్జనార్

- మహిళలకు హైదరాబాద్ కొత్త సీపీ సజ్జనార్ కీలక సూచన
- ప్రైవేట్ ఫోటోలు, సున్నితమైన సమాచారాన్ని పంచుకోవద్దని స్పష్టీకరణ
- మోసగాళ్లు వాటిని సులభంగా దుర్వినియోగం చేస్తారని వెల్లడి



**హైదరాబాద్:** ఎడిజిటల్ ప్రపంచం ఓ మాయాజాలం... ఎన్నో ప్రయోజనాలు ఉన్నప్పటికీ, అంతే స్థాయిలో ప్రమాదాలు కూడా పొంచి ఉన్నాయి... ముఖ్యంగా మహిళలు ఆన్‌లైన్ వేదికలపై వ్యక్తిగత ఫోటోలు, సున్నితమైన సమాచారాన్ని పంచుకునే విషయంలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ నగర నూతన పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ హెచ్చరించారు. ఆన్‌లైన్‌లో పొంచి ఉన్న ముప్పు గురించి వివరిస్తూ, మహిళలు

మిగతా 2లో

## మరోసారి మా జోలికి వస్తే దెబ్బకు దెబ్బే.. పాక్ మంత్రి హెచ్చరికలు



## ఖలిస్థానీ ఉగ్రవాదంపై కెనడా ఉక్కుపాదం..




2



2

## తుస్సుమన్న ఫ్రీ బస్సు పథకంతో దివాళా తీసిన ఆర్టీసీ: కేటీఆర్

- బస్సు చార్జీల పెంపు దారుణం: రేవంత్ సర్కార్‌పై కేటీఆర్ ఫైర్
- సిటీ బస్సు చార్జీల పెంపుపై కేటీఆర్ తీవ్ర ఆగ్రహం
- ఒక్కసారే రూ.10 పెంచడం దుర్మార్గమైన నిర్ణయమన్న కేటీఆర్
- హైదరాబాద్ ప్రజలపై సీఎం కక్షగట్టారని విమర్శ

దిన పత్రిక
తొలి సమయం



# కనిపించని స్థానిక జోష్

అక్కడ రాత్రి సమావేశాలు మొదలయ్యాయి. వీటిలో ఖర్చే ప్రధానంగా చర్చకు వస్తోందని ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలానికి చెందిన ఓ పార్టీ నాయకుడు చెప్పారు. ఉత్తర తెలంగాణలో కొన్నిచోట్ల ఖర్చులు మొదలుపెట్టగా, దక్షిణ తెలంగాణలో మోస్తారుగానే ఉంది. ఖమ్మం, నల్లగొండ జిల్లాల్లో మధ్యస్థంగా ఉంది. మరి కొన్నిచోట్ల ఏకగ్రీవాల కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికలకు అధికార, విపక్షాలు అభ్యర్థుల జాబితాల రూపకల్పనలో నిమగ్నమయ్యాయి. ఆయా స్థానాలవారీగా 5 వరకు పేర్లను పంపాలని డీసీసీలకు పీసీసీ సూచించింది. బీఆర్ఎస్ కూడా క్షేత్రస్థాయిలో బలమైన అభ్యర్థుల కోసం అన్వేషిస్తోంది. గతంలో పార్టీ కోసం పని చేసిన వారు, బలంగా ఉన్నవారి కోసం చూస్తోంది. బలమైన అభ్యర్థులను బరిలోకి దించాలని బీజేపీ భావిస్తోంది. అవసరమైన కసరత్తును ప్రారంభించింది. ఎన్నికల నిర్వహణపై సందిగ్ధత నెలకొన్నా.. వచ్చిన అవకాశాన్ని వదులుకోకూడదనే ఉద్దేశంతో జాబితాల్లో తమ పేరు ఉండేలా కొంతమంది ప్రయత్నాలు చేసుకుంటున్నారు. నియోజకవర్గ కేంద్రాల్లోని ఎమ్మెల్యేల క్యాంపు కార్యాలయాలు, రాజకీయ పార్టీల కార్యాలయాలన్నీ ఆశావహులతో నిండిపోతున్నాయి. మరోవైపు పొత్తుల కోసం కూడా ప్రయత్నాలు జరుగుతున్నాయి. స్థానిక ఎన్నికలకు షెడ్యూల్ వచ్చిందంటే ఆ ఉత్సాహం, జోష్ చెప్పలేని స్థాయిలో ఉండేదని, ఈసారి అది కనిపించడం లేదని ఖమ్మంలోని ఓ ప్రింటింగ్ ప్రెస్ యజమాని చెప్పారు. షెడ్యూల్ వచ్చినప్పటి నుంచే కరపత్రాలు, ఫ్లెక్సీలు, జెండాలు, కండువాల కోసం నాయకులు వచ్చేవారని, ఆర్డర్లు రావడంతో తమకు ఊపిరి సలపనంత పని ఉండేదని, ఈసారి ఊహించిన స్థాయిలో ఆర్డర్లు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

# కుండపోత వర్షాలు..

జస్బీర్‌గాన్, మిరిక్ బస్తీ, ధార్ గావ్, నగర్‌కత, మింక్ లేక్ వద్ద వర్షాలతో బీభత్సం తలెత్తిందని అధికారులు తెలిపారు. ఒక్క మిరిక్‌లోనే పలు దుర్ఘటనలలో 11 మంది వరకూ మృతి చెందారు. పలువురు గాయపడ్డారు. ఈ ప్రాంతాలలో ఎక్కువగా కొండచరియలు కూలాయి. డార్జిలింగ్‌లో ఏడుగురు మృతి చెందారు. ఇక్కడ పోలీసులు, స్థానిక అధికార యంత్రాంగం పెద్ద ఎత్తున సహాయక చర్యలకు దిగింది. పరిస్థితి గురించి డార్జిలింగ్ జిల్లా సబ్ కలెక్టర్ రిచర్డ్ లెప్చా ఎప్పటికప్పుడు సమాచారం వెలువరిస్తున్నారు. రాత్రి కురిసిన భారీ వర్షాలతో పరిస్థితి దారుణంగా మారింది. సహాయక, పునరావాస చర్యలు సాగిస్తున్నామని వివరించారు.

డార్జిలింగ్ ఇతర ప్రాంతాలలో పరిస్థితిపై ముఖ్యమంత్రి మమత బెనర్జీ స్పందించారు. తాను ఆయా ప్రాంతాలలో సోమవారం పర్యటిస్తామని కొల్‌కతాలో చెప్పారు. బాధిత కుటుంబాలకు పరిహారం ప్రకటించారు. అయితే ఎంత అనేది వివరించలేదు. %యాశ్రీంశీ =ముం% – నక్సల్స్‌తో చర్చల ప్రసక్తే లేదు: అమిత్ షా ప్రధాని మోడీ డార్జిలింగ్ ఇతర చోట్ల పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు సానుభూతి వ్యక్తం చేశారు. చాలా ప్రాంతాలలో వరదలలో చిక్కుపడ్డ వారిని, శిథిలాల కింద కూరుకుపోయిన వారిని సకాలంలో రక్షించడంతో మృతుల సంఖ్య గణనీయంగా తగ్గింది. అయితే చాలా వరకూ ఇళ్లు బురద మేటల్లో, విరిగిపడ్డ కొండచరియలతో దారుణ స్థితికి చేరాయి. పరిస్థితి విషమంగానే ఉందని నార్త్ బెంగాల్ వ్యవహారాల మంత్రి ఉదయన్ గుహ పిటిఐ వార్తా సంస్థకు తెలిపారు. డార్జిలింగ్‌కు వచ్చిన వేలాది మంది పర్యాటకులు ఎటు కదలలేని స్థితిలో చిక్కుపడ్డారు. వారికి సరైన ఏర్పాట్ల కోసం అధికార యంత్రాంగం శ్రమిస్తోంది. భూటాన్‌లో భారీ వర్షాలతో నీటి ప్రవాహం భారీగా దిగువన ఉన్న ఉత్తర బెంగాల్ జిల్లాల్లో పరవళ్లు తొక్కింది. పర్యాటకులు కంగారు పడవద్దని వారిని సురక్షిత ప్రాంతాలకు లేదా వారి గమ్యస్థానాలకు చేర్చేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి మమత బెనర్జీ సచివాలయంలో అధికారులతో సమీక్ష తరువాత చెప్పారు.

# నాలుగు రోజులు కుండపోతే

తెలంగాణ రాష్ట్రంలో రాబోయే నాలుగు రోజుల పాటు కుండపోత వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలతో పాటు, కొన్ని ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వానలు పడే అవకాశం ఉందని తెలిపారు. దక్షిణ కర్ణాటక నుంచి తమిళనాడు అంతర్భాగంగా సగటు సముద్ర మట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తులో ద్రోణి కొనసాగుతుండగా, తమిళనాడు తీరం వెంబడి నైరుతి బంగాళాఖాతంలో సగటు సముద్ర మట్టానికి 3.1 కిలోమీటర్ల ఎత్తులో ఉపరితల ఆవర్తనం విస్తరించి ఉంది. వీటి ప్రభావంతో తెలంగాణ వ్యాప్తంగా ఆదివారం వర్షాలు కురిశాయి.

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనంతో కురిసిన భారీ వర్షాల నుంచి కొలుకుంటున్న ప్రజలకు వాతావరణ శాఖ మరో అలర్ట్ ఇచ్చింది. రాష్ట్రాంలో నాలుగు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. సోమవారం రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. దీంతో పాటు మంగళవారం రాష్ట్రంలోని ఆదిలాబాద్, కొమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లో అక్కడక్క వర్షాలు కురుస్తాయని, ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. రాష్ట్రంలో రానున్న 24 గంటల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. రాష్ట్రవ్యాప్తంగా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని తెలిపింది.

16 జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. వీటిలో ఆసిఫాబాద్, ఆదిలాబాద్, పెద్దపల్లి, భూపాలపల్లి, కొత్తగూడెం, ములుగు, మెదక్, కామారెడ్డి, సిద్దిపేట, జనగామ, హనుమకొండ, ఖమ్మం , వరంగల్, సూర్యాపేట, మహబుబాబాద్ జిల్లాలు ఉన్నాయి. కాగా, శనివారం అత్యధికంగా ములుగు జిల్లా ఏటూరు నాగరంలో 11 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. ఖమ్మం జిల్లా లింగాలలో 9.3, ఖమ్మం రూరల్ లో 8.9, మేడారంలో 8.4, జనగామ జిల్లా గూడూరులో 7.3 సెంటీమీటర్ల చొప్పున వర్షపాతం నమోదైంది.. హైదరాబాద్ సహా తెలంగాణ వ్యాప్తంగా పలు చోట్ల వర్షం కురిసింది. హైదరాబాద్‌లోని అమీర్‌పేట్, పంజాగుట్ట, ఫిల్మ్‌నగర్, ఖైరతాబాద్, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, యూసఫ్‌గూడ, కోఠి, సుల్తాన్ బజార్, అబిడ్స్, నాంపల్లి, బషీర్‌బాగ్, లక్డీకపూల్, లిబర్టీ, హిమాయత్‌నగర్, నారాయణగూడ, లోయర్ ట్యాంక్‌బండ్, నెక్లెస్‌రోడ్, కుత్బుల్లాపూర్, చింతల్ సాయినగర్, మల్కాజిగిరి, ముషీరాబాద్, సికింద్రాబాద్ వెస్ట్‌మారేడ్‌పల్లి పరిసర ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. రహదారులపై నీరు నిలవడంతో వాహనదారులు రాకపోకలకు ఇబ్బందులు పడ్డారు. ములుగు జిల్లా ఏటూరు నాగారంలో అత్యధికంగా 11 సెం.మీ వర్షపాతం నమోదైంది. లింగాల(ఖమ్మం)లో 10సెం.మీ, మొగడంపల్లి(సంగారెడ్డి)లో 9.8 సెం.మీ, పల్లెగూడెం(ఖమ్మం)లో 8.98 సెం.మీ, మేడారం(ములుగు)లో 8.43 సెం.మీ, పుల్కల్(సంగారెడ్డి)లో 7.45 సెం.మీ, గూడూర్(జనగామ)లో 7.38 సెం.మీ, వికారాబాద్ జిల్లా ఖాసింపూర్, బషీరాబాద్‌లో 7 సెం.మీ, పెరుమాండ్ల-సంకీస(మహబూబాబాద్)లో 7 సెం.మీ, కొండాపూర్(సంగారెడ్డి)లో 6.48 సెం.మీ, మోమిన్‌పేట్(వికారాబాద్)లో 6.35 సెం.మీ వర్షపాతం, కూనారం(పెద్దపల్లి)లో 6.18 సెం.మీ, కాసిందేవిపేట(ములుగు)లో 8.78 సెం.మీ వర్షపాతం నమోదైంది.

తమిళనాడులో పలు జిల్లాలను భారీ వర్షాలు ముంచెత్తనున్నాయి. రాష్ట్రంలోని 12 జిల్లాల్లో నేడు కుండపోత వర్షాలు కురుస్తాయని చెన్నైలోని ప్రాంతీయ వాతావరణ కేంద్రం (ఆర్ఎంసీ) హెచ్చరిక జారీ చేసింది. కొన్ని ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసే అవకాశం ఉందని పేర్కొంది. వాతావరణ శాఖ తాజా బులెటిన్ ప్రకారం మదురై, రామనాథపురం, కృష్ణగిరి, ధర్మపురి, సేలం, తిరుపత్తూరు, నమక్కల్, తిరుచిరాపల్లి, దిండిగల్, థేని, విరుదునగర్, శివగంగ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. దక్షిణ ద్వీపకల్పం, దాని పరిసర ప్రాంతాలపై కొనసాగుతున్న అల్పపీడనం కారణంగానే ఈ వర్షాలు కురుస్తున్నాయని వాతావరణ శాఖ నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఈ వ్యవస్థ బంగాళాఖాతం, అరేబియా సముద్రం నుంచి తేమను ఎక్కువగా గ్రహిస్తుండటంతో వర్ష తీవ్రత పెరుగుతోందని తెలిపారు. శనివారం కూడా రాష్ట్రంలోని చాలా ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు పడ్డాయి. కృష్ణగిరి జిల్లాలోని హొసూరులో అత్యధికంగా 12 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు కాగా, దిండిగల్‌లో 11 సెం.మీ., విల్లుపురం జిల్లాలోని అవలూరుపేట, సెమ్మేడు ప్రాంతాల్లో 10 సెం.మీ. చొప్పున వర్షం కురిసింది. ఇక రేపటి నుంచి 10వ తేదీ వరకు తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్ ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కొనసాగుతాయని వాతావరణ కేంద్రం అంచనా వేసింది. భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, నీరు నిలిచిన ప్రాంతాలకు దూరంగా ఉండాలని అధికారులు కోరారు. రైతులు కూడా వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా వ్యవసాయ పనులను ప్లాన్ చేసుకోవాలని సూచించారు. ఎలాంటి అత్యవసర పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు వీలుగా విపత్తు నిర్వహణ బృందాలను సిద్ధంగా ఉంచినట్లు ప్రభుత్వం ప్రకటించింది.

# దగ్గు మందు వాడకంపై రాష్ట్రాలకు కేంద్రం కీలక ఆదేశాలు

చర్యలు చేపట్టింది. ఈ ఘటనపై కేంద్ర ఆరోగ్య మంత్రి జేపీ నడ్డా ఆదేశాలతో ఆరోగ్య శాఖ కార్యదర్శి పుణ్య సలిల శ్రీవాస్తవ అధ్యక్షతన అన్ని రాష్ట్రాలతో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. నిపుణుల బృందం ఛింద్వారాలో పర్యటించి మరణాలకు గల కారణాలపై విశ్లేషణ జరిపింది. చిన్నారులు వాడిన 19 రకాల మందుల శాంపిళ్లను సేకరించి పరీక్షించగా, 'కోల్డ్రిఫ్' అనే దగ్గు సిరప్‌లో డైఇథిలిన్ గ్లైకాల్ (%ణజు+%) అనే ప్రమాదకర రసాయనం పరిమితికి మించి ఉన్నట్లు తేలింది. ఈ సిరప్‌ను తమిళనాడులోని కాంచీపురంలో ఉన్న ఒక యూనిట్‌లో తయారు చేస్తున్నట్లు అధికారులు గుర్తించారు. తనిఖీల అనంతరం, ఆ తయారీ యూనిట్ లైసెన్సును రద్దు చేయాలని సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ (%జణూజూ%) సిఫార్సు చేసింది. అంతేకాకుండా, సంబంధిత కంపెనీపై క్రిమినల్ చర్యలు కూడా ప్రారంభించినట్లు ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఈ సందర్భంగా, ఔషధ తయారీ కంపెనీలన్నీ సవరించిన షెడ్యూల్ 'ఎం' నిబంధనలను కచ్చితంగా పాటించాలని ఆరోగ్య కార్యదర్శి నొక్కిచెప్పారు. పిల్లల విషయంలో దగ్గు మందుల వాడకాన్ని తగ్గించేలా చూడాలని, ప్రజలకు అవగాహన కల్పించాలని రాష్ట్రాలకు సూచించారు. ఆరోగ్యానికి సంబంధించిన అసాధారణ సంఘటనలపై నిఘా పెంచాలని, ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల నుంచి సకాలంలో నివేదికలు తెప్పించుకోవాలని ఆదేశించారు.

# డిజిటల్ ప్రపంచంలో మహిళలు అప్రమత్తంగా ఉండాలి: సీపీ సజ్జనార్

మోసగాళ్ల వలలో చిక్కుకోవద్దని ఆయన కీలక సూచనలు చేశారు. నగరంలో జరుగుతున్న జైన్ ఇంటర్నేషనల్ ట్రేడ్ ఆర్గనైజేషన్ (జిటో) కనెక్ట్ 2025 కార్యక్రమంలో భాగంగా ఆయన మహిళా పారిశ్రామికవేత్తలతో ముఖాముఖి నిర్వహించారు. ఇటీవలే నగర పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఆయన, ఈ వేదికగా మహిళల భద్రతకు సంబంధించిన అంశాలను ప్రస్తావించారు. ఆదివారం తన 'ఎక్స్' ఖాతాలో ఈ విషయంపై ఆయన పోస్ట్ చేశారు. "చాలామంది మహిళలు తమ ప్రైవేట్ ఫోటోలను, వ్యక్తిగత విషయాలను ఆన్‌లైన్‌లో పంచుకుంటున్నారు. కానీ వాటిని దుండగులు సులభంగా దుర్వినియోగం చేసే ప్రమాదం ఉంది. నకిలీ గుర్తింపులతో పరిచయం చేసుకొని, నమ్మించి మోసం చేసే వారి సంఖ్య పెరిగిపోతోంది" అని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మోసపోయారని గ్రహించిన తర్వాత కూడా కొందరు వారితో సంభాషణలు కొనసాగిస్తున్నారని, ఇది మరింత ప్రమాదకరమని సజ్జనార్ స్పష్టం చేశారు. అలాంటి చర్యలు బ్లాక్‌మెయిలింగ్‌కు ఆస్కారం కల్పిస్తాయని తెలిపారు. "ఆన్‌లైన్‌లో ఎవరినైనా గుడ్డిగా నమ్మవద్దు. ఏదైనా సమాచారం పంచుకునే ముందు ఒకటికి రెండుసార్లు ధృవీకరించుకోవాలి. డిజిటల్ ప్రపంచాన్ని అందరికీ సురక్షితంగా మార్చేందుకు మనమందరం కలిసికట్టుగా పనిచేయాలి" అని ఆయన పిలుపునిచ్చారు. ఇదే కార్యక్రమంలో సజ్జనార్ మహిళల శక్తిసామర్థ్యాలను కొనియాడారు. హైదరాబాద్ పోలీస్ విభాగంలో తన బృందంలో దాదాపు 50 శాతం మంది మహిళా ఐపీఎస్ అధికారులే ఉండటం గర్వకారణంగా ఉందని అన్నారు. "వారు ఒకవైపు ఇంటి బాధ్యతలను, మరోవైపు కఠినమైన వృత్తిపరమైన విధులను ఎంతో అంకితభావం, క్రమశిక్షణతో సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు. నేటి భారతదేశానికి మహిళలు ప్రతిఘటన, నాయకత్వం, ఆవిష్కరణలకు నిజమైన ప్రతీకలు. వారు మొత్తం ప్రపంచానికే స్ఫూర్తి, బలం" అని ఆయన ప్రశంసించారు.

అక్టోబర్ 3న కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రారంభించిన ఈ జిటో కనెక్ట్ 2025 ప్రదర్శన మూడు రోజుల పాటు సాగనుంది. ఇందులో 600కు పైగా స్టాళ్లు, ఆరు భారీ అరీనాలు ఏర్పాటు చేశారు. బిల్డ్ మార్ట్, బిజినెస్ బే, ప్రాపర్టీ పెవిలియన్ వంటి విభాగాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. ఈ కార్యక్రమంలో బాబా రాందేవ్, కమలేశ్ పటేల్ (దాదాజీ), సినీ నటుడు బొమన్ ఇరానీ, క్రికెటర్ సూర్య కుమార్ యాదవ్, కేంద్ర మాజీ మంత్రి స్మృతి ఇరానీ వంటి పలువురు ప్రముఖులు పాల్గొని ప్రసంగించారు.

## మోదీ, రేవంత్.. 'బడే భాయ్, చోటా భాయ్': హరీశ్ రావు

చెరిగారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వంపై విరుచుకుపడుతూ, "కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు గుండు సున్నా ఇచ్చారు. రాష్ట్రం నుంచి 8 మంది ఎంపీలను గెలిపించినందుకు కృతజ్ఞత కూడా చూపలేదు. నల్లధనం తెచ్చి రూ.15 లక్షలు ఇస్తామన్న హామీ, రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామన్న మాట ఏమైంది?" అని హరీశ్ రావు ప్రశ్నించారు. రూ.350 ఉన్న గ్యాస్ సిలిండర్ ధరను రూ.1200కు, రూ.65 ఉన్న పెట్రోల్‌ను రూ.100కు పెంచింది బీజేపీ కాదా? అని నిలదీశారు. ఎన్నికలు రాగానే ధరలు తగ్గించినట్లు డ్రామాలు ఆడి, ఎన్నికలు ముగియగానే మళ్లీ పెంచి ప్రజలను మోసం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. మరోవైపు, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపైనా హరీశ్ రావు విమర్శలు గుప్పించారు. "నమ్మి ఓటేసిన ప్రజలను సీఎం రేవంత్ రెడ్డి నట్టేట ముంచుతున్నారు. కేసీఆర్ హయాంలో ఎన్నడూ లేనివిధంగా రైతులు నేడు యూరియా కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. యూరియాను సకాలంలో అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది" అని దుయ్యబట్టారు. తెలంగాణ రైతులంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చిన్నచూపని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సంగారెడ్డి జిల్లా పరిషత్‌తో పాటు ఉమ్మడి మెదక్ జిల్లాలోని అన్ని స్థానాలను బీఆర్ఎస్ కైవసం చేసుకుంటుందని హరీశ్ రావు ధీమా వ్యక్తం చేశారు. కష్టకాలంలో తెలంగాణకు కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీ మాత్రమే శ్రీరామరక్ష అని ఆయన స్పష్టం చేశారు. వరెవరు అధికారులు పోలీసోళ్లు ఇబ్బంది పెట్టిర్రో వాళ్ళందరి సంగతి చెబుతామని హరీశ్‌రావు హెచ్చరించారు. పోలీసులు, అధికారులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. పోయిన పదేళ్లు ఊకున్నాం.. ఈసారి అట్లుండదని అన్నారు. ఈసారి అభివృద్ధి చేస్తాం.. ఎక్స్ట్రాలు చేసిన అధికారులకు వడ్డీతో సహా చెల్లిస్తామని స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టిన వాళ్లను అరెస్టు చేస్తున్నారని.. కాంగ్రెస్ ఎమ్మెల్యేల్లారా జాగ్రత్త అని వార్నింగ్ ఇచ్చారు.

ఎల్లారెడ్డి నియోజకవర్గం గాంధారి మండలంలో నిర్వహించిన బీఆర్ఎస్ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశానికి మాజీ మంత్రి హరీశ్‌రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు సమక్షంలో బీజేపీ నుంచి పెద్దఎత్తున కార్యకర్తలు, నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. అనంతరం హరీశ్‌రావు మాట్లాడుతూ..రేవంత్ రెడ్డి వచ్చిన తర్వాత పన్నులేసుడు తప్ప కొత్తవి ఇచ్చిందేమీ లేదని హరీశ్‌రావు అన్నారు. మళ్లీ భూముల ధరలు పడిపోయాయని తెలిపారు. బీర్ల ధరలు, విస్కీ ధరలు పెంచిండని తెలిపారు. ఆడోళ్లకి ఫ్రీ బస్సు అన్నాడు.. మొగోళ్లకు డబల్ టికెట్ కొడుతున్నారని తెలిపారు. కేసీఆర్ తెచ్చిన పథకాలను బంద పెట్టిండు.. న్యూట్రిషన్ కిట్టు బందు.. కేసీఆర్ కిట్టు బందు.. బతుకమ్మ చీరలు బంద్ అయినాయన్నారు. కేసీఆర్ ఉండంగా ఎట్ల ఇచ్చిండు.. రేవంత్ రెడ్డి ఎందుకు బంద్ చేసిండు అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డిది కేవలం దోచుకునే ప్రభుత్వమని విమర్శించారు.

కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో వృద్ధులకు 44వేల రూపాయలు బాకీ పడిందని అన్నారు. రైతుబంధు 15వేలు ఇస్తా అన్నారని హరీశ్‌రావు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ 15 వేలు ఇచ్చిందా అని ప్రశ్నించారు. పోయిన యాసంగికి 3 ఎకరాలకు ఇచ్చి మిగితా ఎగ్గొట్టిండని విమర్శించారు. కౌలు రైతుకి ఇస్తా, రైతుకి ఇస్తా అన్నాడని తెలిపారు. రైతుకు లేదు.. కౌలు రైతుకు లేదని అన్నారు. ఒక సంవత్సరంలో రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తా అన్నాడని.. కానీ 5 వేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదని తెలిపారు. రేవంత్ రెడ్డి అంటే చీఫ్ మినిస్టర్ కాదు.. కటింగ్ మాస్టర్ అని ఎద్దేవా చేశారు. పథకాలు కటింగ్ పెడుతాడు. కేసీఆర్ కట్టిన బిల్డింగ్ లకు రిబ్బన్ కత్తిరిస్తారని అన్నారు. ప్రజలకు పాలేందో నీలేవో తెలిసిపోయిందన్నారు. తెలంగాణలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా 100 సీట్లు బీఆర్ఎస్ పార్టీ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

## తుస్సుమన్న ఫ్రీ బస్సు పథకంతో దివాళా తీసిన ఆర్టీసీ: కేటీఆర్

హైదరాబాద్: సిటీ బస్సు చార్జీల పెంపుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. జంటనగరాల్లో బస్ చార్జీల పెంపు నిర్ణయం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకేసారి ఏకంగా రూ.10 పెంచి పేద, మధ్య తరగతి ప్రయాణికుల జేబులను కొల్లగొట్టాలని సీఎం నిర్ణయించారని ధ్వజమెత్తారు. చార్జీల పెంపుతో ప్రయాణికుడిపై నెలకు రూ.500 అదనపు భారం పడుతుందని చెంపారు. బడుగు జీవులు ఎలా బతకాలో ముఖ్యమంత్రి చెప్పాలని డిమాండ్ చేశారు. కనీస చార్జీపై 50 శాతం ధర పెంచడం అసమర్థ విధానాలకు నిదర్శనమన్నారు. సీఎం రేవంత్ రెడ్డి హైదరాబాద్ ప్రజలపై కక్ష పెంచుకున్నారని ఎక్స్ వేదికగా మండిపడ్డారు. 'సిటీ బస్సు చార్జీలను ఒకటి కాదు రెండు కాదు.. ఏకంగా ఒకేసారి 10 రూపాయలు పెంచి జంట నగరంలోని పేద మధ్యతరగతి ప్రయాణికుల జేబులను కొల్లగొట్టాలని చూస్తున్న రేవంత్ రెడ్డి నిర్ణయాలు దుర్మార్గమైనవి. పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలతో అల్లాడుతున్న తరుణంలో.. ప్రతి ప్రయాణికుడిపై నెలకు 500 రూపాయల అదనపు భారం మోపితే బడుగుజీవులు ఎలా బతకాలో ముఖ్యమంత్రే సమాధానం చెప్పాలి. ఇప్పటికే విద్యార్థుల బస్ చార్జీలు, టీ-24 టిక్కెట్ చార్జీలను పెంచింది చాలదన్నట్టు.. ఇప్పుడు కనీస చార్జీపై కనికరం లేకుండా 50 శాతం టిక్కెట్టు ధరలను పెంచడం రేవంత్ అసమర్థ విధానాలకు నిదర్శనం. రాజధానివాసుల నడ్డివిరిచి ప్రతినిత్యం దాదాపు కోటి రూపాయల భారం మోపాలని చూస్తున్న ముఖ్యమంత్రి హైదరాబాద్ ప్రజలపై కక్ష పెంచుకుంటున్నట్టు అర్థమవుతోంది. తుస్సుమన్న ఫ్రీ బస్సు పథకంతో దివాళా తీసిన ఆర్టీసిని గట్టెక్కించాల్సిందిపోయి, సామాన్య ప్రయాణికుల నడ్డి విరచాలని చూడటం క్షమించరానిది.' అని కేటీఆర్ ట్వీట్ చేశారు. జంట నగరాల్లో సిటీ బస్సు చార్జీలను పెంచాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఒక్కసారి కనీస చార్జిని ఏకంగా 10 రూపాయలు పెంచడం దుర్మార్గమని, ఇది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసమర్థ పాలనకు నిదర్శనమని ఆయన విమర్శించారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్ణయంతో పేద, మధ్యతరగతి ప్రయాణికుల జేబులను కొల్లగొట్టాలని చూస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. ఇప్పటికే నిత్యావసరాల ధరల పెరుగుదలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఇలాంటి సమయంలో బస్సు చార్జీలు పెంచడం వల్ల ప్రతి ప్రయాణికుడిపై నెలకు అదనంగా 500 రూపాయల భారం పడుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో బడుగుజీవులు ఎలా బతకాలో ముఖ్యమంత్రే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కనీస చార్జీపై ఏకంగా 50 శాతం పెంచడం దారుణమని కేటీఆర్ అన్నారు. విద్యార్థుల బస్ పాస్ చార్జీలు, టీ-24 టికెట్ ధరలు పెంచిన ప్రభుత్వం, ఇప్పుడు సామాన్య ప్రజలపైనా భారం మోపుతోందని మండిపడ్డారు. ఉచిత బస్సు పథకం విఫలమవడం వల్లే ఆర్టీసీ దివాళా తీసిందని, ఇప్పుడు ఆ నష్టాన్ని పూడ్చుకోవడానికి ప్రజల నడ్డి విరుస్తున్నారని ఆరోపించారు. రాజధాని వాసులపై రోజుకు కోటి రూపాయల భారం మోపే ఈ నిర్ణయం, హైదరాబాద్ ప్రజలపై ముఖ్యమంత్రికి ఉన్న కక్షను స్పష్టం చేస్తోందని కేటీఆర్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు.

## మరోసారి మా జోలికి వస్తే దెబ్బకు దెబ్బే.. పాక్ మంత్రి హెచ్చరికలు

మరోసారి తమపైకి సైనిక దాడికి దిగితే తీవ్ర పరిణామాలు ఉంటాయని భారతదేశానికి పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ హెచ్చరికలు వెలువరించారు. పాకిస్థాన్‌తో ఇస్లామాబాద్ : మరోసారి తమపైకి సైనిక దాడికి దిగితే తీవ్ర పరిణామాలు ఉంటాయని భారతదేశానికి పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ హెచ్చరికలు వెలువరించారు. పాకిస్థాన్‌తో సైనిక దుస్సాహసానికి దిగితే తాము ఈసారి ఘాటైన రీతిలో జవాబు ఇచ్చి తీరుతామని ఆయన ఆదివారం ప్రకటించారు. ఎటువంటి కవ్వింపు చర్యలకు దిగినా చూస్తూ ఊరుకునేది లేదన్నారు. ఇటీవలే భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, సైనిక దళాల చీఫ్ ద్వివేదిలు వేర్వేరుగా పాకిస్థాన్‌పై ఆపరేషన్ సిందూర్ రెండో దశ ఉంటుందని ప్రకటించారు. వారి వైఖరి మారకపోతే గ్లోబ్‌లో నుంచి పాక్ మటుమాయం అవుతుందని ద్వివేది ఘాటుగా స్పందించిన నేపథ్యంలో దీనికి పాక్ రక్షణ మంత్రి జవాబిచ్చారు. భారతదేశం నుంచి వెలువడుతున్న పలు కవ్వింపు ప్రకటనలను తాము గమనిస్తున్నామని, ఎటువంటి సైనిక చర్యకు దిగినా దెబ్బకు దెబ్బతీసి తీరుతామని ఆసిఫ్ హెచ్చరించారు. భారత పాలకపక్షం తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి ప్రగాల్భాలకు దిగుతోందని మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆసిఫ్ క్రికెట్ పరిభాషలో మాట్లాడారు. భారత్ 0-6 తేడాతో కీలక పరాజయం పొందింది. అయినా తిరిగి ఇదే తంతుకు దిగితే ఈసారి స్కోర్ అల్లా అనుకుంటే ఇంతకు ముందటికంటే మరింత బాగుంటుందని వ్యాఖ్యానించారు. అయితే ఈ 0-6 మాటలకు అర్థం ఏమిటనేది ఆయన వివరించలేదు. అయితే పాకిస్థాన్ సేనలు బారత్‌కు చెందిన ఆరు యుద్ధ విమానాలను కూల్చివేశాయనే విషయం చెప్పడానికి యత్నించి ఉంటారని భావిస్తున్నారు.

## ఖలిస్థానీ ఉగ్రవాదంపై కెనడా ఉక్కుపాదం..

ఖలిస్థానీ వేర్పాటువాద సంస్థలకు తమ దేశం నుంచే నిధులు అందుతున్నాయన్న వాస్తవాన్ని కెనడా ప్రభుత్వం తొలిసారి అధికారికంగా అంగీకరించింది. ఈ మేరకు దేశంలోని మనీలాండరింగ్, ఉగ్రవాద ఫండింగ్‌పై విడుదల చేసిన ఒక కీలక నివేదికలో ఈ విషయాన్ని స్పష్టంగా పేర్కొంది. సేవా సంస్థల ముసుగులో జరుగుతున్న ఈ నిధుల మళ్లింపుపై కెనడా ఇంటెలిజెన్స్ వర్గాలు ప్రత్యేకంగా దృష్టి సారించాయి. కెనడా ఆర్థిక శాఖ ఇటీవల విడుదల చేసిన "అసెస్‌మెంట్ ఆఫ్ మనీలాండరింగ్, టెర్రరిస్ట్ ఫైనాన్సింగ్ రిస్క్స్ ఇన్ కెనడా 2025" నివేదికలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. బబ్బర్ ఖల్సా ఇంటర్నేషనల్, ఇంటర్నేషనల్ సిక్ యూత్ ఫెడరేషన్ వంటి ఖలిస్థానీ వేర్పాటువాద గ్రూపులతో పాటు హమాస్, హెజ్‌బొల్లా వంటి సంస్థలు కూడా కెనడాలోని వ్యక్తులు, సంస్థల నుంచి ఆర్థిక సహాయం పొందుతున్నాయని ఆ నివేదిక వెల్లడించింది. ఖలిస్థానీ ఉగ్రవాదం నుంచి పొంచి ఉన్న ముప్పును ఈ నివేదిక హమాస్, హెజ్‌బొల్లా వంటి సంస్థలతో పోల్చడం గమనార్హం. కెనడాలోని పలు నాన్-ప్రాఫిట్, ఛారిటబుల్ సంస్థలకు వస్తున్న విరాళాలను ఉగ్ర కార్యకలాపాలకు మళ్లిస్తున్నారనే ఆరోపణలు చాలాకాలంగా ఉన్నాయి.

## సిపిఐ శత వసంతాల ఉత్సవాల ముగింపు సభకు బయలుదేరిన సుజాతనగర్ మండలం నాయకులు



సుజాతనగర్ తొలి సమయం అక్టోబర్ 5 ది:05-10-2025 (ఆదివారం) సాయంత్రం 3-00గంటలకు %ా=% గార్డెన్స్ ఈనాడు ఆఫీసు వద్ద ఖమ్మంలో సిపిఐ శత వసంతాల ముగింపు ఉత్సావాల ఆహ్వాన సంఘం సన్నాహక సమావేశం ఏర్పాటు చేయనైనది ఈ సమావేశంలో జాతీయ కార్యదర్శి కామ్రేడ్ డి రాజా రాష్ట్ర జాతీయ నాయకులు పాల్గొంటారు రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కామ్రేడ్ కూనంనేని సాంబశివరావు అధ్యక్షతన సమావేశం జరుగుతుంది ఈ సమావేశానికి సుజాతనగర్ మండల కార్యదర్శి సహాయ కార్యదర్శిలు జిల్లా కార్యవర్గ సభ్యులు జిల్లా కౌన్సిల్ సభ్యులు మండల కార్యవర్గ సభ్యులు కౌన్సిల్ సభ్యులు ప్రజాసంఘాల నాయకులు ముఖ్య కార్యకర్తలు తరలి వెళ్లడం జరిగింది

## వనపర్తి జిల్లా కొత్త కోర్ట్ శంకుస్థాపన.



తొలి సమయం, వనపర్తి, అక్టోబర్ 5 జిల్లా కొత్త కోర్ట్ శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ఆధారపు న్యాయమూర్తి జస్టిస్ అనిల్ కుమార్ జూకంటి గారిని,మాజీ జస్టిస్ అండ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేషన్ కమిటీ చైర్మన్ నాగార్జున గారిని తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి గారు ఎర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు.కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, వనపర్తి జిల్లా కోర్ట్ ప్లీడర్ కిరణ్ కుమార్,వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చీర్ల జనార్ధన్, వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బాబా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మన్యం యాదవ్, పాండు రావు,సురేష్, కొండన్న, జానంపేట నాగరాజు, వెంకటేష్, పెద్దమందడి మండల్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు,తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి



తొలి సమయం, వనపర్తి, అక్టోబర్ 5 పెబ్బేరు మండలం మాలపల్లి గ్రామం లోని రెడ్డి గారి రాఘవేందర్ రెడ్డి అన్విత రెడ్డి ల వివాహ కార్యక్రమానికి వ్యవసాయ శాఖ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హాజరయ్ నూతన వధూవరులను ఆశీర్వదించారు.

కార్యక్రమం లో మండల పట్టణ అధ్యక్షులు వనం రాములు, పట్టణ పార్టీ అధ్యక్షులు దిలీప్ కుమార్ రెడ్డి, మునిసిపల్ వైస్ చైర్మన్ కర్రె స్వామి, ధర్మారెడ్డి, %దీ=ా% ముఖ్య నాయకులు, వడ్డె ఈశ్వర్, రాజశేఖర్, పరమేష్, రాఘవేందర్, సాయి, మధు, వీరస్వామి, సోషల్ మీడియ కన్వీనర్ వడ్డె రమేష్, భరత్ కుమార్ రెడ్డి, ఆనంద్, యుగేందర్ రెడ్డి, వేణు, అఖిల్ చారి, అగ్గి రాముడు, శశి రెడ్డి, సాయికుమార్, ప్రకాష్, గోవర్ధన్, వేణు, విష్ణువర్ధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి తల్లి దొంతి కాంతమ్మ కన్నుమూత నివాళులు అర్పించిన ఎమ్మెల్యే రామచంద్రనాయక్ మరియు ఎంపీ పోరికి బలరాం నాయక్



తొలి సమయం అక్టోబర్ 5:నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి తల్లి, దొంతి కాంతమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషాద సమయంలో, హన్మకొండలోని వారి నివాసంలో పార్థివదేహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించిన ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ మరియు మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ , వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తిలిపినారు.కుటుంబ సభ్యులు ఎదుర్కొంటున్న ఆమెలెని లోటును తీర్చలేనిదని , ఆమె సేవలు, ఆత్మీయత మరియు కృషికి గౌరవం తెలిపి ఓదార్చారు.

# ఆశావాహులకు దడ పుట్టిస్తున్న యువగళం.

### ఎన్నికల బరిలో కదం తొక్కబోతున్న యువత.

### మారబోతున్న రాజకీయ పరిణామాలు.




తొలి సమయం: ఇనుగుర్తి, అక్టోబర్ 05: నూతనంగా ఏర్పడిన ఇనుగుర్తి మండలానికి గత ఎన్నికల్లో జరిపిన మాదిరిగా 14 వార్డులతో కూడిన గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని ఎన్నికల సంబంధిత అధికారులు రిజర్వేషన్లతో కూడిన14 వార్డులకు సంబంధించిన వివరాలను వెల్లడించడం జరిగినది. ఎన్నికల నగారా మోగిన నాటి నుండి రాజకీయ నాయకులు తమ బలాన్ని నిరూపించుకోవడం కోసం యువతను ఆకర్షించుకోవడం కోసం రాజకీయ నాయకులు తమ ప్రయత్నాలు విపరీతంగా చేయడం జరుగుతున్నది.కానీ యువత భవిష్యత్తు ఆలోచించి ఏ రాజకీయ పార్టీలకు లొంగకుండా తామే ఎన్నికల బరిలో ఉండడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పడంతో రాజకీయ నాయకులకు తలనొప్పిగా మారినది. అందరూ చదువుకున్న మేధావులు కాబట్టి యువతనే ఎన్నికల్లో నిలబడి ఇనుగుర్తి గ్రామపంచాయతీ చరిత్రను తిరగరాయాలని కొంతమంది యువకులు ఆలోచించి ఎన్నికల బరిలో నిలవడానికి ముందుకు వస్తున్నారు పార్టీలకు సంబంధం లేకుండా స్వతంత్ర అభ్యర్థులుగా ఎన్నికల్లో నిలబడడానికి చాలామంది యువకులు ఆసక్తి చూపుతున్నారని మేధావుల వర్గాల్లో చర్చనీయంగా మారింది.

### కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికలలో హామీ ఇచ్చిన

# 6 గ్యారంటీలు అమలు చేయడంలో విఫలం

**పసుమర్తి సీతారాములు**

**బి ఆర్ఎస్ పార్టీమండల అధ్యక్షుడు**



తొలి సమయం తొర్రూరు అక్టోబర్ 5తొర్రూరు మండలం గుర్తూర్, నాంచారి మదూర్ గ్రామాల్లో జరిగిన గ్రామ సమావేశాల్లో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రంలో గత అసెంబ్లీ ఎన్నికల ముందు అనేక బూటకపు హామీలు ఇచ్చి ఆరు గ్యారెంటీ పేరుతో ఓట్లు దండుకొని గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ ఒక్కటి కూడా సంపూర్ణంగా అమలు చేయకపోగా ప్రజల్ని, రైతులని ,కూలీలని, విద్యార్థులని, యువతను, నిరుద్యోగులను మోసం చేస్తూ తప్పుడు విధానాలతో ముందుకు పోతుంది.ఇంటింటికి గ్యారెంటీ కార్డులు ఇచ్చి మాయ మాటలు చెప్పి తప్పుడు వాగ్దానాలు ఇచ్చి 100 రోజుల్లో అమలు చేస్తానని బోగస్ మాటలు చెప్పి ప్రజల హక్కులకు భంగం కలిగిస్తూ పాలన కొనసాగిస్తుంది, ఇప్పటికైనా ప్రజలు వాస్తవాన్ని గమనించి కాంగ్రెస్ కి పార్టీ కి స్థానిక ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్ మండల నాయకులు నలమాస ప్రమోద్, కుర్ర శ్రీనివాస్ ,అనుమాండ్ల ప్రదీప్ రెడ్డి ,మాచర్ల వెంకన్న, సింగిల్ విండో డైరెక్టర్ మెరుగు ప్రకాష్ సీనియర్ నాయకులు గుద్దేటి మల్లయ్య, మాజీ సర్పంచ్ సింగర్ కుమార్, మెరుగు రమేష్ ఈదురు వెంకన్న , శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ కుంభం సుకన్య, గుంటుక యాదలక్ష్మి, మంచ కృష్ణమూర్తి, కుమార్, నలమాస వెంకటేశ్వర్లు దానం రమేష్, లకావత్ యాకోబ్ ఉదావత్ యాకోబ్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పాలస్తీనా ప్రజలకు మద్దతుగా అక్టోబర్ 7న సంఘీభావ ర్యాలీని జయప్రదం చేయండి.






## ఇల్లందులో సన్నాహాక సదస్సు, కరపత్రల ఆవిష్కరణలో వక్తల పిలుపు

తొలి సమయం, ఇల్లందుఅక్టోబర్, 05.పాలస్తీనా ప్రజలపై అమెరికా సామ్రాజ్యవాదం మద్దతుతో ఇజ్రాయిల్ కొనసాగిస్తున్న దాడులను నిరసిస్తూ పాలస్తీనా ప్రజలకు మద్దతుగా అక్టోబర్ 7న ఇల్లందులో నిర్వహించే సంఘీభావ ర్యాలీకి అన్నివర్గాల ప్రజలు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పాలస్తీనా సంఘీభావ కమిటీ కన్వీనర్ సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఆవునూరి మధు,సిపిఐ (ఎం-ఎల్)మాస్ లైన్ రాష్ట్ర నాయకురాలు చంద్ర అరుణ,సిపిఎం జిల్లా నాయకులు ఎస్.ఏ.నబి,సిపిఐ జిల్లా నాయకులు బంధం నాగయ్య,కాంగ్రెస్ మైనార్టీ సెల్ నాయకులు ఎండి.ఘని,సిపిఐ (ఎం-ఎల్)న్యూడెమోక్రసీ (చంద్రన్నవర్గం)జిల్లా నాయకులు ఏ.సాంబ, టీపీఎఫ్ జిల్లా నాయకులు ఎట్టి ప్రశాంత్ పిలుపునిచ్చారు.

అక్టోబర్ 7న ఇల్లెందులో నిర్వహించే పాలస్తీనా సంఘీభావ ర్యాలీని జయప్రదం చేయాలని కోరుతూ ఆదివారం ఇల్లెందు సిపిఎం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సన్నాహక సదస్సు, కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు.ఆయిల్ సంపదపై ఆధిపత్యం కొరకు అమెరికా ప్రోద్బలంతో ఇజ్రాయిల్ పాలస్తీనా ప్రజలపై రెండు సంవత్సరాలు నుండి దాడులు కొనసాగిస్తుందని ఈదాడులలో లక్షలాది మంది ప్రజలు చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.తమ నేల కోసం,మనుగడ కోసం,స్వేచ్ఛ కోసం శత్రువుకు లొంగకుండా నేటికీ పాలస్తీనా ప్రజలు పోరాడుతున్నారని అన్నారు.పాలస్తీనా పై ఇజ్రాయిల్ సాగిస్తున్న మారణ కాండను తక్షణమే ఆపాలని డిమాండ్ చేస్తూ అక్టోబర్ 7న సంఘీభావ కమిటీ ఆధ్వర్యంలో ఇల్లెందు పట్టణంలో నిర్వహించే ర్యాలీలో అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఇల్లందు పాలస్తీనా సంఘీభావ కమిటీ కన్వీనర్ ఆవునూరి మధు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఆలేటి కిరణ్,సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ పట్టణ కార్యదర్శి ఎండి. రాసుద్దిన్,సిపిఐ పట్టణకార్యదర్శి భాసా శ్రీనివాస్,మండల కార్యదర్శి బొప్పిశెట్టి సత్యనారాయణ,టిపిటిఎఫ్ మండల అధ్యక్షులు బి.వెంకట్రావు,ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు కొక్కు సారంగపాణి,టి యు సి ఐ జిల్లా కార్యదర్శి ఎస్.కే.యాకూబ్ షావలి,పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు భూక్య శ్యామ్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బయ్యా అభిమన్యు,పి డి ఎస్ యు జిల్లాకార్యదర్శి జి.గణేష్,సిఐటియు జిల్లా నాయకులు తాళ్లూరి కృష్ణ,ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షులు తోడేటి నాగేశ్వరరావు,పివైఎల్ రాష్ట్ర అధ్యక్షులు మోకాళ్ళ రమేష్,ఏఐటిఎఫ్ రాష్ట్ర కన్వీనర్ సూర్ణపాక నాగేశ్వరరావు,ఏజిఎస్ రాష్ట్ర నాయకులు వజ్జా సురేష్,వివిధ ప్రజా సంఘాల నాయకులు తోడేటి నాగేశ్వరరావు, ఉడత అయిలయ్య, వాంకుడోత్ సరోజన, ఆలేటి సంధ్య, మరియమ్మ,వంకుడోత్ మోతిలాల్,తాళ్లూరి కృష్ణ,రావూరి ఉపేందర్ రావు,మల్లెల వెంకటేశ్వర్లు,మన్యం మోహన్ రావు,ఎట్టి నరసింహారావు,కల్తీ సీతారాములు,తొగర సామెల్,ఎల్. చిన్నస్వామి,బి. మాంగ్యా,ఏ.శంకర్,వి శ్రీను,పి.సుధాకర్,పి. లక్ష్మీనారాయణ,బి. సంతు,ఎం.మాలు తదితరులు పాల్గొన్నారు.

# బిజినెస్ లో పెట్టుబడి పెట్టించి మోసం చేసిన వ్యక్తిని రిమాండ్ చేసిన పోలీసులు

తొలి సమయం మహబూబాబాద్ అక్టోబర్ 5మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం, మహబూబాబాద్ టౌన్ పరిధిలోని ఒక బాధితురాలికి మాయమాటలు చెప్పి తన బిజినెస్ లో పెట్టుబడి పెడితే అధిక లాభాలు వస్తాయని నమ్మించి, ఆ యువతి చేత సుమారు 6 (ఆరు) లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టించి మోసం చేసిన బత్తుల రవికిరణ్, వయస్సు 44 సం,లు పత్తిపాక, మహబూబాబాద్ అనే వ్యక్తిని తేది:04-10-2025 శనివారం రోజున నిందితుని ఆఫీస్ దగ్గర పట్టుకుని కోర్టులో హాజరుపరచి రిమాండుకు తరలించామని తెలియపరచినారు, మరియు ఇలాంటి మోసపూరిత చైన్ మార్కెటింగ్ వ్యాపారాలు చేస్తే అధిక డబ్బులు ఇస్తామని ప్రజలను మోసం చేసే వ్యక్తులను నమ్మవద్దని మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి తెలిపినారు.



## స్థానిక ఎన్నికలు రిజర్వేషన్లపై కోర్టు తీర్పు కీలకం




తొలి సమయం శ్రీరంగాపూర్ అక్టోబర్ 5 శ్రీరంగాపురం మండలంలోని స్థానిక సంస్థల ఎన్నికలకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈనెల తొమ్మిదిన నోటిఫికేషన్ జారీ చేసేందుకు సిద్ధమవుతున్న అందరి దృష్టి కోర్టు ఉత్తరాలపైనే ఉంది. రిజర్వేషన్ జీవో పై 8న హైకోర్టు ఏం చేయబోతుందని మండలంలోని అన్ని పార్టీ ల నేతల్లో ఉత్కంఠ నెలకొంది. రిజర్వేషన్ల ఆధారంగా పోటీ చేసేందుకు నేతలు చురుగ్గా అడుగులు వేస్తున్నారు.

## ఎంబిబిఎస్ సీటు సాధించిన విద్యార్థికి సన్మానం చేసిన రావుల



తొలి సమయం పెబ్బేరు అక్టోబర్ 5 పెబ్బేరు మండలం యాపర్ల గ్రామానికి చెందిన బి ఆర్ఎస్ సీనియర్ నాయకులు అల్లిపిర్ కుమారుడు మహమ్మద్ ఖాజా పాషా ఎంబిబిఎస్ లో గవర్నమెంట్ సీటు సంధించినందుకు మాజీ రాజ్య సభ సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి గారు సన్మానం చేశారు.భవిష్యత్ లో అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అలాగే ఎంబిబిఎస్ఐపోయిన వెంటనే ఇది ఎంబిబిఎస్కూడా కంప్లీట్ చేయాలని అన్నారు.ఉన్నత చదువులు చదువుకొని గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఖాజా కు చెప్పారు.తరువాత అల్లిపిర్ ను ఖాజా ను రావుల సన్మానం చేశారు.కార్యక్రమం లో బి ఆర్ స్ మండల పట్టణ అధ్యక్షులు వనం రాములు దిలీప్ రెడ్డి మాజీ మునిసిపల్ వైస్ చైర్మన్ కర్రె స్వామి సీనియర్ నాయకులు వడ్డె ఈశ్వర్ రాజశేఖర్ సాయి వీరస్వామి సోషల్ మీడియ కన్వీనర్ వడ్డె రమేష్ ఆనంద్ మాధవ రెడ్డి నాగేష్ మన్యం వేణు బలరాం మన్యం అఖిల్ వేణు బాలరాజు తదితరులు పాల్గొన్నారు

## కురవి వీరభద్ర స్వామిని దర్శించుకున్న ఎంపీ పోరికి బలరామ్ నాయక్



తొలిసమయం మహబూబాబాద్ అక్టోబర్ 5:మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యుడు పోరిక బలరాం నాయక్ పవిత్ర క్షేత్రం కురవి వీరభద్ర స్వామినీ దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి ఆశీస్సులు స్వీకరించిన ఎంపీ, ఆలయ పురోహితులు, భక్తులతో ఆత్మీయంగా సమావేశం నిర్వహించినారు,ఈ సమావేశం లో కురవి ప్రధాన కార్యదర్శి అవీరే మోహన్ రావు, కురవి మాజీ సర్పంచ్ బానోత్ తుకారాం నాయక్, డోర్నకల్ నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొర్ని అనిల్, కురవి యూత్ ఉపాధ్యక్షులు, కురవి మాజీ వార్డు సభ్యులు లక్ష్మణ్ నాయక్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ నవీన్ నాయక్, మండల సీనియర్ నాయకులు దైద భద్రయ్య తదితర నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు భక్తులు పాల్గొన్నారు.ఎంపీని ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు ఘనంగా స్వాగతించి, స్వామివారి ఆశీస్సులు అందజేశారు. కార్యక్రమం భక్తి మరియు ఆధ్యాత్మిక వాతావరణంలో వైభవంగా సాగింది.దర్శనం అనంతరం ఎంపీ పోరిక బలరాం నాయక్ గారు మాట్లాడుతూ:జిల్లా మరియు రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల అభ్యున్నతిని దృష్టిలో ఉంచుకుని వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తోందనీ. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రం శరవేగంగా అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందనీ. జడ్పీ చైర్‌పర్సన్, జెడ్పిటిసి, ఎంపీటిసి, ఎంపీపీ, సర్పంచులు త్వరలో జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ . ప్రజల ఆశీర్వాదంతో అన్ని స్థానాల్లో విజయాన్ని సాధిస్తుందనీ అన్నారు.

## హైదరాబాద్‌లో దంచికొడుతున్న వానలు.. బయటకు రావొద్దంటూ అధికారుల హెచ్చరికలు

నగరంలోని పలు ప్రాంతాల్లో ఆదివారం తెల్లవారు జామున భారీ వర్షం కురిసింది. ఉదయం 7 గంటలు మొదలు బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, పంజాగుట్ట, ఎస్ఆర్‌నగర్, ఫిల్మ్ నగర్, ఖైరతాబాద్, అమీర్‌పేట, యూసఫ్‌గూడ, లక్డీకపూల్, నాంపల్లి, కోఠి, సుల్తాన్‌బజార్, బషీర్‌బాగ్, లిబర్టీ, హిమాయత్‌నగర్, నారాయణగూడ, లోయర్ ట్యాంక్‌బండ్..హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో ఆదివారం తెల్లవారు జామున భారీ వర్షం కురిసింది. ఉదయం 7 గంటలు మొదలు బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, పంజాగుట్ట, ఎస్ఆర్‌నగర్, ఫిల్మ్ నగర్, ఖైరతాబాద్, అమీర్‌పేట, యూసఫ్‌గూడ, లక్డీకపూల్, నాంపల్లి, కోఠి, సుల్తాన్‌బజార్, బషీర్‌బాగ్, లిబర్టీ, హిమాయత్‌నగర్, నారాయణగూడ, లోయర్ ట్యాంక్‌బండ్, నెక్లెస్‌రోడ్ తోపాటు నగరంలో పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. క్యూములో నింబస్ మేఘాల ప్రభావంతో హైదరాబాద్ నగరంలో పలు ప్రాంతాల్లో ఈ మేరకు వర్షం దంచి కొడుతుంది.రోడ్లమీదకి వర్షపు నీరు చేరడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికార యంత్రాంగం సూచిస్తుంది. పంజాగుట్ట, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, మూసాపేట్, బేగంపేట్, ఖైరతాబాద్ ప్రాంతాల్లో భారీగా వర్షం కురుస్తుంది. వర్షాల కారణంగా పలుచోట్ల ట్రాఫిక్ మళ్ళిస్తున్న పోలీసులు. శ్రీనగర్ కాలనీ ప్రధాన రహదారి చెరువుని తలపిస్తోంది. పలు అపార్ట్మెంట్లోకి వరద నీరు చేరుకుంది.

# కాంగ్రెస్ పార్టీకి స్థానిక ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలి

**మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్**

తొలి సమయం దంతాలపల్లి అక్టోబర్ 5:బిఆర్ఎస్ పార్టీమండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్ పాల్గొన్నారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

తెలంగాణ రాష్ట్రంలో గత అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అనేక బూటకపు హామీలు ఇచ్చి ఆరు గ్యారెంటీ పేరుతో ఓట్లు దండుకొని గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ ఒక్కటి కూడా సంపూర్ణంగా అమలు చేయలేదని ప్రజల్ని మోసం చేసిందని ఆరోపించారు, ఇంటింటికి వచ్చి ఓట్లు అడిగే కాంగ్రెస్ నాయకులను ఆరు హామీలు అమలు ఏమైందని నిలదీయాలని ఆయన అన్నారు, ప్రజలకు ఆరు హామీల కార్డులు ఇచ్చి మాయ మాటలు చెప్పిన కాంగ్రెస్ నాయకులను నిలదీయాలని పిలుపునిచ్చారు, తప్పుడు వాగ్దానాలు ఇచ్చి 100 రోజుల్లో అమలు చేస్తానని మోసం చేసిందని, ప్రజలు వాస్తవాన్ని గమనించి కాంగ్రెస్ పార్టీ కి స్థానిక ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీలోకి లక్ష్మీపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ తారమ్మ బిక్షం, ఆంజనేయులు మరియు కొందరు కార్యకర్తలు చేరారు, ఈ కార్యక్రమంలో మండల నాయకులు, నూకల వెంకటేశ్వర రెడ్డి , గౌతమ్ రెడ్డి, ధర్మారపు వేణు, వెంకటరెడ్డి, కిషోర్, రాము గౌడ్ , మాలోతు శ్రీను, బానోతు సోమన్న, నరసయ్య,తదితరులు పాల్గొన్నారు.





## వైభవంగా దసరా ముగింపు ఉత్సవాలువాసవిమాతను దర్శించుకున్న ప్రముఖులు



తొలి సమయం పెబ్బేరు అక్టోబర్ 5 పెబ్బేరు మండలంలోని దసరా పండుగ ముగింపు ఉత్సవాలు ఆదివారం పెబ్బేరు పట్టణంలోని శ్రీశ్రీశ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో వైభవంగా ముగిశాయి. 26 మంది ఆర్యవైశ్య దంపతులతో ఆలయ అర్చకులు కిట్టు స్వామి బృందం పూర్ణాహుతి హోమాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. అమ్మవారిని వెండడి చీరతో విశేషంగా అలంకరించి మహా మంగళహారతి నీరాజనం ఇచ్చారు. తీర్థ, ప్రసాదాలను అందజేశారు. అనంతరం పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మహేష్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ చేశారు. రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నా రెడ్డి, స్థానిక రాజకీయ ప్రముఖులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. నవరాత్రుల్లో నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రతిభ చూపిన చిన్నారులకు, మహిళలకు ఆర్యవైశ్య నిర్వాహకులు బహుమతులు ప్రదానం చేశారు. సాయంత్రం వాసవిమాత ఉత్సవ విగ్రహంతో పట్టణంలోని పూరవీధుల గుండా శోభా యాత్ర చేశారు. మహిళలు, పురుషులు స్థానిక సుభాష్ చౌరస్తాలో కోలాటం, బతుకమ్మలు, పిల్లల నృత్యాలతో సందడి చేశారు. బాణా సంచా కాల్చి ఉత్సవాలకు ఊపు తెచ్చారు. అక్కడి నుంచి బీచుపల్లికి వెళ్లి కృష్ణా నది వద్ద అమ్మవారికి నదీ స్నానం చేయించారు. పెళ్లికాని యువతీ, యువకులకు ప్రత్యేక పూజలు చేశారు.

## కురవి వీరభద్ర స్వామిని దర్శించుకున్న ఎంపీ పోరికి బలరామ్ నాయక్



తొలిసమయం మహబూబాబాద్ అక్టోబర్ 5:మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యుడు పోరిక బలరాం నాయక్ పవిత్ర క్షేత్రం కురవి వీరభద్ర స్వామినీ దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి ఆశీస్సులు స్వీకరించిన ఎంపీ, ఆలయ పురోహితులు, భక్తులతో ఆత్మీయంగా సమావేశం నిర్వహించినారు, ఈ సమావేశం లో కురవి ప్రధాన కార్యదర్శి అవీరే మోహన్ రావు, కురవి మాజీ సర్పంచ్ బానోత్ తుకారాం నాయక్, డోర్నకల్ నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొర్ని అనిల్, కురవి యూత్ ఉపాధ్యక్షులు, కురవి మాజీ వార్డు సభ్యులు లక్ష్మణ్ నాయక్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ నవీన్ నాయక్, మండల సీనియర్ నాయకులు దైద భద్రయ్య తదితర నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు భక్తులు పాల్గొన్నారు. ఎంపీని ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు ఘనంగా స్వాగతించి, స్వామివారి ఆశీస్సులు అందజేశారు. కార్యక్రమం భక్తి మరియు ఆధ్యాత్మిక వాతావరణంలో వైభవంగా సాగింది.దర్శనం అనంతరం ఎంపీ పోరిక బలరాం నాయక్ గారు మాట్లాడుతూ:జిల్లా మరియు రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల అభ్యున్నతిని దృష్టిలో ఉంచుకుని వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తోందనీ. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రం శరవేగంగా అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందనీ. జడ్పీ చైర్‌పర్సన్, జెడ్పిటిసి, ఎంపీటిసి, ఎంపీపీ, సర్పంచులు త్వరలో జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ . ప్రజల ఆశీర్వాదంతో అన్ని స్థానాల్లో విజయాన్ని సాధిస్తుందనీ అన్నారు.

# కోల్డ్రిఫ్ దగ్గు మందుపై పరీక్ష.. భయంకరమైన నిజాలు వెల్లడి! ఏకంగా 46 శాతం..

తమిళనాడు ప్రభుత్వం పరీక్షించిన కోల్డ్రిఫ్ దగ్గు సిరప్‌లో 48.6 శాతం డైఇథిలీన్ గ్లైకాల్ కనుగొన్నారు, ఇది ప్రమాదకర స్థాయి. ఈ కల్తీ సిరప్ మధ్యప్రదేశ్, రాజస్థాన్, మహారాష్ట్రలలో అనేక మంది పిల్లల మరణాలకు కారణమైంది. %ణజు+% మూత్రపిండాలు, నాడీ వ్యవస్థను దెబ్బతీసి, తీవ్ర ఆరోగ్య సమస్యలు, శాశ్వత నష్టానికి దారితీస్తుంది.

తమిళనాడు ప్రభుత్వం కోల్డ్రిఫ్ దగ్గు సిరప్‌ను పరీక్షించగా అందులో 48.6 శాతం డైథిలిన్ గ్లైకాల్ (%ణజు+%) ఉన్నట్లు తేలింది. ఇది అనుమతించదగిన పరిమితి 0.01 శాతం కంటే చాలా ఎక్కువగా ఉంది. మధ్యప్రదేశ్, రాజస్థాన్, మహారాష్ట్రలలో కోల్డ్రిఫ్ దగ్గు సిరప్ సేవించిన తర్వాత చాలా మంది పిల్లలు మరణించారు. డైఇథిలీన్ గ్లైకాల్ (%ణజు+%) ఇథిలీన్ గ్లైకాల్ అనేవి రంగులేని, వాసన లేని ద్రవాలు, తీపి రుచి కలిగి ఉంటాయి. బ్రేక్ ఫ్లూయిడ్స్, ఇంక్స్, పెయింట్స్, కూలెంట్లు, యాంటీఫ్రీజ్ ద్రావకాల ఉత్పత్తి వంటి పారిశ్రామిక అనువర్తనాల్లో వీటిని ప్రధానంగా ఉపయోగిస్తున్నప్పటికీ, కొన్ని ఔషధ కంపెనీలు వాటి తక్కువ ధర కారణంగా వాటిని మందులలో కల్తీగా ఉపయోగిస్తున్నాయి.



డైథిలిన్ గ్లైకాల్ మానవ శరీరంలో విషంగా పనిచేస్తుంది. ఇది కేంద్ర నాడీ వ్యవస్థను దెబ్బతీస్తుంది, గుండె, మూత్రపిండాల వైఫల్యానికి దారితీస్తుంది. వైద్య నిపుణుల అభిప్రాయం ప్రకారం, %ణజు+%ని నేరుగా ఉపయోగించలేం, ఇది ఇతర రసాయనాలతో కలిపి సమ్మేళనాలను ఏర్పరుస్తుంది. మానవ శరీరం లోపల, ఇది డైగ్లైకోలిక్ ఆమ్లంగా జీవక్రియ చేయబడుతుంది, ఇది తీవ్రమైన మూత్రపిండాలు, నరాల నష్టాన్ని కలిగించే పదార్థం. %ణజు+% విషప్రయోగం నుండి బయటపడిన పిల్లలు కూడా దీర్ఘకాలిక మూత్రపిండాలు, నాడీ సంబంధిత సమస్యల ప్రమాదంలో ఉన్నారు.

**డైథిలిన్ గ్లైకాల్ శరీరాన్ని ఎలా ప్రభావితం చేస్తుంది?**

దగ్గు సిరప్‌లలో డైథిలిన్ గ్లైకాల్‌ను ఉపయోగించినప్పుడు, స్వల్పకాలిక, దీర్ఘకాలిక హాని కలుగుతుందని డాక్టర్ ప్రభాకర్ తివారీ వివరించారు. స్వల్పకాలిక ప్రభావాలలో వాంతులు, కడుపు నొప్పి, మూర్ఛలు, మూత్ర విసర్జనలో ఇబ్బంది ఉంటాయి. దీర్ఘకాలికంగా ఇది శాశ్వత మూత్రపిండాల నష్టం, నాడీ సంబంధిత బలహీనతకు దారితీస్తుంది. ప్రస్తుతం నాగ్‌పూర్‌లో కలుషితమైన సిరప్ తాగిన తర్వాత చాలా మంది పిల్లలు ఆసుపత్రి పాలయ్యారు. కోలుకోవడానికి వైద్యులు డయాలసిస్‌తో సహా వివిధ చర్యలు తీసుకుంటున్నప్పటికీ. భవిష్యత్తులో ఈ బాధిత పిల్లలు దీర్ఘకాలిక మూత్రపిండాలు, నరాల సంబంధిత సమస్యలతో బాధపడుతూనే ఉండవచ్చని వారు హెచ్చరిస్తున్నారు.

# వాన నీరు ఆరోగ్యానికి ఎంత మంచిదంటే..

## జుట్టు, చర్మకాంతితో పాటు బీపీకి చెక్ పెట్టొచ్చు ఇలా..



ఇది క్లోరోఫిల్‌లోని ముఖ్యమైన మూలకం, కిరణజన్య సంయోగక్రియ ప్రక్రియకు అవసరమైన మూలకం. అలాగే, వర్షాకాలంలో పిడుగులు పడినప్పుడు, వాతావరణంలోని నైట్రోజన్ హైడ్రోజన్‌తో కలిసిపోవడానికి సహాయపడుతుంది. ఇది భూమి మట్టిలో వర్షం ద్వారా తీసుకువెళ్ళే మొక్కలకు క్లిష్టమైన ఎరువులు అందిస్తుంది. వర్షపు నీరు తాగడానికి సురక్షితమేనా..? అన్న ప్రశ్నకు సమాధానం అవుననే అంటున్నారు ఆరోగ్య నిపుణులు. వర్షపు నీటిని తాగడం ఆరోగ్యానికి చాలా మంచిదని చెబుతున్నారు. చాలా అంటే చాలా మంచిది. ప్రపంచవ్యాప్తంగా చాలా మంది ఇప్పటికీ వర్షపు నీటిని నేరుగా సేకరించి ఏడాది పొడవునా ఉపయోగిస్తున్నారు. ఇది వారి ఆరోగ్యాన్ని కూడా కాపాడుతుంది. అయితే, వర్షపు నీటిని సేకరించడానికి సరైన సమయాన్ని ఎంచుకోవడం చాలా అవసరం. అయితే వర్షాకాలం ప్రారంభమైన కొన్ని రోజుల తర్వాత పడే వాననీటిని సేకరించాలి. ఎందుకంటే ఆ వర్షపు నీరు తాగడానికి అనువైనదిగా పరిగణిస్తారు. అయితే ఇందుకు సేకరణ కోసం రాగి పాత్రలను ఉపయోగించడం చాలా మంచిది. ఎందుకంటే రాగికి నీటి నాణ్యతను పెంచే లక్షణం ఉంటుంది. వర్షపు నీరు పంపు నీటి కంటే, చవకైన, మెరుగైన ప్రత్యామ్నాయం. ఇందులో ఉన్న అనేక ఆరోగ్య ప్రయోజనాలు దాగి ఉన్నాయి. వర్షపు నీటిని తాగడం వల్ల దాని ఆల్కలీన్ %జూం% కారణంగా జీర్ణక్రియ మెరుగుపడుతుందని చెబుతారు. అలాగే రక్తపోటు సమస్య కూడా అదుపులోకి వస్తుందని చెబుతున్నారు. వర్షపు నీరు ఆరోగ్యకరమైన చర్మం, జుట్టుకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. వర్షపు నీటిలో ఆల్కలీన్ %జూం% చర్మం, సహజ స్థితిస్థాపకత, తేమను నిర్వహించడానికి సహాయపడుతుంది. వర్షపు నీటితో జుట్టును కడగడం వల్ల జుట్టు బలపడుతుంది. జుట్టు పెరుగుదలను కూడా ప్రోత్సహిస్తుంది. వర్షపు నీటిని చర్మంపై రాసుకుంటే మొటిమలు, మచ్చలు పోతాయి. వర్షపు నీరు శరీరాన్ని పునరుజ్జీవింపజేస్తుంది. ఇది కంఫర్ట్‌ను అందిస్తుంది. అలాగే అలసట నుంచి ఉపశమనం కలిగిస్తుంది. అంతేకాదు.. వర్షపు నీటిలో నత్రజని, అధిక సాంద్రత ఉంటుంది. ఇది క్లోరోఫిల్‌లోని ముఖ్యమైన మూలకం, కిరణజన్య సంయోగక్రియ ప్రక్రియకు అవసరమైన మూలకం. అలాగే, వర్షాకాలంలో పిడుగులు పడినప్పుడు, వాతావరణంలోని నైట్రోజన్ హైడ్రోజన్‌తో కలిసిపోవడానికి సహాయపడుతుంది. ఇది భూమి మట్టిలో వర్షం ద్వారా తీసుకువెళ్ళే మొక్కలకు క్లిష్టమైన ఎరువులు అందిస్తుంది.

# మహిళలకు జింక్ ఎందుకు ముఖ్యం

## అది లేకపోవడం వల్ల ఎలాంటి సమస్యలు వస్తాయి?




స్త్రీ శరీరం ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటుంది. ఇది యుక్తవయస్సు నుండి గర్భం, తల్లిపాలు, రుతువిరతి వరకు అనేక మార్పులకు లోనవుతుంది. శరీరానికి ఐరన్, కాల్షియం ఎంత అవసరమో, జింక్ ఉనికి కూడా అంతే ముఖ్యం. మన శరీరంలో పోషకాలు ఉండటం మంచి ఆరోగ్యానికి చాలా ముఖ్యం. జింక్ మన ఆరోగ్యానికి అవసరమైన ఖనిజాలలో ఒకటి. దాని లోపం అనేక సమస్యలను కలిగిస్తుంది.

**జింక్ చర్మ ఆరోగ్యానికి మంచిది:**

జింక్ యాంటీ బాక్టీరియల్ సామర్థ్యాల వల్ల మొటిమలు, తామర, ఇతర చర్మ సమస్యలను నివారించవచ్చు.

ఇది ఆరోగ్యకరమైన చర్మాన్ని కలిగి ఉండటానికి, వృద్ధాప్య సంకేతాలను తగ్గించడానికి, కొల్లాజెన్ ఏర్పడటానికి ప్రేరేపిస్తుంది. స్త్రీ పునరుత్పత్తి వ్యవస్థ అభివృద్ధి, పనితీరు జింక్‌పై ఎక్కువగా ఆధారపడి ఉంటుంది. ఇది ఈస్ట్రోజెన్, ప్రొజెస్టెరాన్, టెస్టోస్టెరాన్ శరీరం సంశ్లేషణకు కూడా బాధ్యత వహిస్తుంది. లైంగిక అభివృద్ధికి అవసరమైన ముఖ్యమైన హార్మోన్లు, సంతానోత్పత్తికి జింక్ చాలా అవసరం.

**జింక్ మెదడు ఆరోగ్యానికి సహాయపడుతుంది:**

మెదడు అభివృద్ధికి, పనితీరుకు జింక్ చాలా అవసరం. ఇది న్యూరోట్రాన్స్మిటర్ల ఉత్పత్తిలో పాల్గొంటుంది, ఇవి మానసిక స్థితిని నియంత్రించడానికి, నరాల ప్రేరణల ప్రసారానికి చాలా ముఖ్య పాత్ర పోషిస్తుంది.

**గుండె ,ఎముకల ఆరోగ్యాని మంచిది:**

జింక్ వల్ల గుండె ఆరోగ్యం ప్రభావితమవుతుంది. ఇది రక్తపోటును నియంత్రిస్తుంది. బలమైన రక్త నాళాలను నిర్వహించడానికి సహాయపడుతుంది. ఆరోగ్యకరమైన ఎముకలను రూపొందించడానికి జింక్ కీలకమైన ఖనిజం. ఇది ఎముక పగుళ్లు,బోలు ఎముకల వ్యాధి వంటి వ్యాధులను నివారిస్తుంది.

**గాయం నయం చేయడానికి:**


శరీరంలో జింక్ లోపిస్తే గాయాలు త్వరగా మానవు. జింక్ కొల్లాజెన్ సంశ్లేషణలో సహాయపడుతుంది, ఇది గాయం నయం చేయడానికి అవసరమైన ప్రోటీన్‌గా పరిగణించబడుతుంది. జింక్ దెబ్బతిన్న చర్మాన్ని రిపేర్ చేస్తుంది. ఇది రుచి, వాసన సామర్థ్యాన్ని పదునుపెడుతుంది.

**థైరాయిడ్ పనితీరును మెరుగుపరుస్తుంది:**

జింక్ థైరాయిడ్ హార్మోన్లు శరీరం జీవక్రియ, మానసిక స్థితి, శక్తి స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది.

# ఈ ట్యాబ్లెట్‌తో సగానికి

## తగ్గనున్న క్యాన్సర్ మరణాల ముప్పు



న్యూయార్క్ : లంగ్ క్యాన్సర్ నుంచి మరణాల ముప్పును 50 శాతం తగ్గిస్తూ వినూత్న ఆవిష్కరణగా ముందుకొచ్చిన నూతన ట్యాబ్లెట్ (%ఔశీఅంవతీ ాఅశ్రీశ్రీ%) ఆశలు రేకెత్తిస్తోంది. పదేండ్ల పాటు ప్రపంచవ్యాప్తంగా చేపట్టిన క్లినికల్ ట్రయల్స్‌లో సానుకూల ఫలితాలు రావడంతో ఈ వండర్ పిల్ క్యాన్సర్ రోగుల్లో ఆశాకిరణంలా మారింది. చికాగోలో జరిగిన అమెరికన్ సొసైటీ ఆఫ్ క్లినికల్ ఆంకాలజీ వార్షిక సమావేశంలో వెల్లడించిన సర్వే ఫలితాల్లో ఈ విషయం వెలుగుచూసింది.

టాగ్రిసోగా మార్కెట్ కానున్న ఓసిమెర్టినిబ్ అనే డ్రగ్ లంగ్ క్యాన్సర్ రోగుల్లో ప్రభావవంతంగా పనిచేస్తున్నట్టు గుర్తించారు. కాగా, ఈ మందును ఆస్ట్రాజెనెకా అభివృద్ధి చేసింది. క్యాన్సర్ మరణాల్లో అత్యధికంగా లంగ్ క్యాన్సర్ మరణాలు నమోదవుతుండగా ఏటా 18 లక్షల మంది లంగ్ క్యాన్సర్‌తో మృత్యువాతన పడుతున్నారు.

ఈ రోగులకు ఉపశమనంగా 30 ఏండ్ల కిందట మన ఏం చేయలేకపోయేవారమని అధ్యయన రచయిత, యేల్ క్యాన్సర్ సెంటర్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ రాయ్ హెర్బస్ట్ పేర్కొన్నారు. లంగ్ క్యాన్సర్ చికిత్సలో ఇప్పుడు ఈ ఔషధం ముందుకొచ్చిందని, థెరఫీలకు లొంగని లంగ్ క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల్లో యాభై శాతం మరణాలను తగ్గించే అద్భుతమైన ఔషధం ఇదని చెప్పారు. ఈ మందును 26 దేశాల్లోని రోగులపై పరీక్షించామని తెలిపారు.



# పార్కిన్సన్ వ్యాధి నియంత్రణకు

## మహిళ మెదడులో పేస్‌మేకర్

న్యూఢిల్లీ : పార్కిన్సన్స్ వ్యాధి నియంత్రణకు ఢిల్లీ వైద్యులు మెదడు లోపల పేస్‌మేకర్‌ను అమర్చి ఓ మహిళకు నూతన జీవితం ప్రసాదించారు. గత తొమ్మిదేండ్లుగా పార్కిన్సన్స్ వ్యాధితో బాధపడుతున్న సావిత్రి దేవి (51) అనే మహిళకు నరాల డిజార్డర్‌ను సరిచేసేందుకు ఢిల్లీలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రి వైద్యులు ఆమె మెదడులో పేస్‌మేకర్‌ను అమర్చారు. దేవికి తరచూ వణుకు రావడం, కదలికల్లో ఇబ్బందులు, రిజిడిటీ వంటి లక్షణాలు బయటపడగా క్రమంగా అవి మరింత పెరగడంతో ఆమె నడిచేందుకు, కనీసం బెడ్‌పై నుంచి లేచేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి. ఆమె కాళ్లు, చేతులు కూడా నియంత్రణ కోల్పోయి కదులుతుండేవి. ఆపై మందుల నుంచి కూడా ఆమెకు సైడ్ ఎఫెక్ట్స్ రావడం మొదలైంది. ఆమె పరిస్థితిని పరిశీలించిన సర్ గంగారాం ఆస్పత్రి వైద్యులు డీప్ బ్రెయిన్ స్టిమ్యులేషన్‌గా పిలిచే మెదడులో పేస్‌మేకర్ అమర్చే ప్రక్రియను సూచించారు.

మెదడులో నిర్ధిష్ట భాగాలను ప్రేరేపించే నూతన సర్జరీగా డీప్ బ్రెయిన్ స్టిమ్యులేషన్‌ను వ్యవహరిస్తారు.

వ్యాధిని నియంత్రించి రోగి జీవనశైలిని మెరుగుపరిచేందుకే ఈ సర్జరీ ఉద్దేశమని న్యూరోసర్జరీ విభాగం అసోసియేట్ కన్సల్టెంట్ డాక్టర్ శ్రేయ్ జైన్ ఓ ప్రకటనలో తెలిపారు.

# ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీ ఎందుకొస్తుంది?

## ఇది అంత ప్రమాదమా?

గర్భధారణ అనే ప్రక్రియ.. అండంతో శుక్రకణం కలిశాక, అది పిండంగా ఏర్పడ్డ సమయం నుంచి మొదలవుతుంది. అండంతో శుక్రకణం కలవడాన్ని 'ఫలదీకరణ' అంటారు. ఫలదీకరణ జరిగాక ఏర్పడ్డ పిండం గర్భసంచిలో పెరగాలి. కానీ, కొన్ని సందర్భాల్లో గర్భసంచిలో కాకుండా.. దాని పరిసరాల్లో పిండం పెరగడాన్ని 'ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీ' అంటారు. అండాశయం (ఓవరీస్) నుంచి అండాన్ని గర్భసంచిలోకి వచ్చేలా తోడ్పడే ట్యూబ్స్‌ను 'ఫెలోపియన్ ట్యూబ్స్' అంటారు. కొన్ని సందర్భాల్లో పిండం గర్భసంచిలో బదులు ఈ ఫెలోపియన్ ట్యూబుల్లో పెరగడంతోపాటు ఒక్కోసారి అండాశయాల్లో (ఓవరీస్), కాస్తంత కిందికి వస్తే గర్భాశయ ముఖద్వారంలో.. ఒక్కోసారి కడుపులో కూడా పెరగవచ్చు. ఈ సమస్యనే 'ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీ'గా వ్యవహరిస్తారు.

ఇలాంటి సందర్భాల్లో సాధారణ గర్భధారణలోలా పిండం ఏర్పడటం, ఆ తర్వాత అది శిశువుగా రూపొందే ప్రక్రియ జరగదు. ఫలితంగా ఆ పిండంలో మనుగడ కొరవడుతుంది. అంతేకాదు.. ఒక్కోసారి అరుదుగా తల్లిలో రక్తస్రావానికి కారణమై, ఆమెకు కూడా ముప్పు తెచ్చిపెడుతుంది.

**లక్షణాలు :**

ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీలో మొదట్లో ఎలాంటి లక్షణాలూ కనిపించవు. అయితే కొంతమందిలో గర్భధారణలో కనిపించినట్టే పీరియడ్స్ ఆగిపోవడం, వికారం, వాంతులు కనిపిస్తాయి. అంతేకాదు.. మామూలుగా తమకు తాముగా చేసుకునే ప్రెగ్నెన్సీ పరీక్షల్లోనూ ఫలితాలు 'పాజిటివ్' అని వస్తాయి.

అయితే, మామూలుగా పిండం ఎదుగుదల గర్భసంచిలో మాత్రమే ఉంటుంది. కానీ, ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీలో పిండం ఎక్కడో గర్భసంచి బయట ఏర్పడుతుంది. కాబట్టి, పిండం ఎదుగుదల నార్మల్‌గా ఉండదు.

ఎప్పుడు అనుమానించాలి? డాక్టర్‌ను ఎప్పుడు సంప్రదించాలి అంటే?

- ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీగా అనుమానించడానికి తోడ్పడే కొన్ని లక్షణాలు ఇలా వ్యక్తమవుతాయి.
- తొలిదశల్లో యోని నుంచి రక్తస్రావం కావడం, పొత్తికడుపులో నొప్పి రావడం ద్వారా ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీగా అనుమానించాలి.
- తల తేలికైపోయిన ఫీలింగ్‌తోపాటు స్పృహ తప్పవచ్చు.
- భుజం నొప్పి కూడా కనిపించవచ్చు.
- ఈ లక్షణాలు కనిపిస్తే తక్షణం డాక్టర్‌ను కలవాలి.

**ఎవరెవరిలో ముప్పు ఉంటుందంటే?**

- మొదట ఒకసారి ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీ వచ్చి ఉన్నవాళ్లలో మరోసారి కూడా వచ్చే అవకాశముంది.
- జీవిత భాగస్వామి నుంచి గనేరియా, క్లమీడియా వంటి కొన్ని లైంగిక సంబంధిత ఇన్ఫెక్షన్లు సోకిన మహిళల్లో ఈ ముప్పు కనిపించవచ్చు.
- సంతాన సాఫల్యత కోసం చికిత్సలు తీసుకుంటున్నవారిలో.
- ఫెలోపియన్ ట్యూబుల్లో లోపాలుండి, వాటిని సరిదిద్దేందుకు శస్త్రచికిత్స తీసుకున్నవారిలో.
- పొగతాగే అలవాటు ఉన్న మహిళల్లో ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీకి అవకాశాలు ఎక్కువ.



**ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీ కాంప్లికేషన్లు**

ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీ చాలావరకు ఫెలోపియన్ ట్యూబుల్లో పెరుగుతుంది. ఆ పెరుగుదలకు తగినట్లుగా సాగలేక ట్యూబులు గాయపడవచ్చు. ఫలితంగా గాయపడ్డ ట్యూబుల్లోంచి తీవ్రమైన రక్తస్రావం అవుతుంది. ఇలా ఆగకుండా అయ్యే రక్తస్రావంతో ఒక్కోసారి తల్లి ప్రాణానికే ముప్పు రావచ్చు.

**నివారణ**

- పొగతాగే అలవాటుకు పూర్తిగా దూరంగా ఉండటం. ఇది ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీ నివారణకే కాదు.. అనేక ఇతర అనారోగ్యాలనూ నివారిస్తుంది.
- లైంగిక సంబంధాల వల్ల సంక్రమించే వ్యాధులను నిర్ధారించడం
- ముందస్తుగా చేసే నిర్ధారణ మరియు చికిత్స ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీలో చాలా ముఖ్యం.

దిన పత్రిక
తొలి సమయం
సోమవారం 06 అక్టోబర్2025

# మనిషి రూపంలో వినాయకుడిని కొలిచే ఏకైక గుడి.. ఎక్కడుందంటే..



గణేషుడు రానే వచ్చాడు.. ఊరు.. వాడా.. గల్లీ గల్లీల్లో ఏర్పాటు చేసిన మండపాల్లో ఆసీనులయ్యారు. దేశ వ్యాప్తంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఎంతో ఘనంగా నిర్వహించుకుంటున్నారు భక్తులు. గణేష్ మండపాల్లో స్వామి వారికి రెండు పూటలా పూజలు చేస్తూ తమ భక్తిని చాటి చెబుతున్నారు. ఇక గణేషుడి ఉత్సవాలు మహారాష్ట్రలో ధూం ధాంగా ఉంటాయి. భారీ స్థాయిలో, ఎత్తైన విగ్రహాలు నెలకొల్పుతారు. అయితే, దేశంలో ఏ ప్రాంతమైనా.. ఏ ప్రదేశమైనా.. ఏ గుడి అయినా.. ఏ మండపం అయినా.. వినాయకుడిని ఏనుగు తల రూపంలో ఉన్న గణనాథుడిగానే కొలుస్తారు. అందమైన ఆ రూపంలో.. పొడవాటి తొండం, బొద్దుగా ఉన్న బొర్రతో చూడచక్కని రూపుతో ఉన్న గణపయ్యను జగమంతా పూజిస్తుంటుంది.

అయితే, మనిషి రూపంలో వినాయకుడిని ఎప్పుడైనా ఊహించుకున్నారా? మనిషి రూపంలో వినాయకుడికి పూజలు ఎప్పుడైనా చేశారా? అంటే మనిషి తల కలిగిన వినాయకుడి విగ్రహానికి పూజలు చేయడం చూశారా? దాదాపు అసాధ్యమనే చెబుతారు. కానీ, మీరు భావించే తప్పు. వినాయకుడిని మనిషి తల రూపంలో పూజించే చోటు ఒకటి ఉంది.

ఆ రూపంలో ఆయనకు ఒక గుడి కూడా కట్టించారు భక్తులు. ఆ గుడిలో నిత్యం పూజలు కూడా చేస్తుంటారు. మరి ఆ ప్రత్యేకమైన టెంపుల్ ఎక్కడుంది? ఆ టెంపుల్‌లో వినాయకుడి మనిషి రూపంలో ఉండటానికి కారణం ఏంటి? ఇందుకు సంబంధించిన ప్రత్యేక వివరాలను ఇప్పుడు మనం తెలుసుకుందాం..

**ఆది వినాయక దేవాలయం..**

ఈ వినాయకుడి ఆలయం తమిళనాడులో ఉంది. ఈ ఆలయం పేరు ఆది వినాయకుడు టెంపుల్. ఇక్కడ గణేశుడు మనిషి రూపంలో పూజించబడతాడు. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే.. ఇలా మనిషి రూపంలో వినాయకుడిని పూజించే ప్రపంచంలోనే ఏకైక ఆలయం ఆది వినాయకుని ఆలయం. ఈ ఆలయంలో గణపయ్య ముఖరూపం.. ఏనుగు తల రూపంలో కాకుండా పూర్తిగా మనిషి ముఖ రూపంలో ఉంటుంది.

**మనిషి ముఖ రూపంలో ఎందుకు పూజిస్తారు?**

గణేషుడిపై కోపోద్రిక్తుడైన శంకరుడు.. ఆ గణేషుడి తలను శరీరం నుంచి వేరు చేస్తాడు. ఆ తరువాత గణేషుడిని మొండెంపై ఏనుగు తలను అమరుస్తారు. అప్పటి నుంచి ముల్లోకాలూ ఏనుగు రూపంలో ఉన్న గణపతినే పూజిస్తారు. కానీ, ఇక్కడి భక్తులు మాత్రం గణపతి మొదటి రూపాన్నే పూజిస్తారు. గణపతి మొదట్లో ఎలా ఉండేవాడో.. ఆ రూపంలో ఆయన్ని ఆరాధిస్తారు భక్తులు. అందుకే ఈ ఆలయానికి ఆది వినాయకుడు అని పేరు కూడా పెట్టారు.

**ఆదివినాయక ఆలయానికి ఎలా చేరుకోవాలి..**

ఈ ఆలయం తమిళనాడు రాష్ట్రంలోని తిరువారూర్ జిల్లాలో కుట్నూర్ నుండి 3 కి.మీ దూరంలో తిల్లతర్పన్ పురి అనే ప్రదేశంలో ఉంది. ఈ ఆలయానికి విమానంలో కూడా వెళ్లవచ్చు. ఆలయానికి సమీపంలోనే విమానాశ్రయం ఉంది. అదేఏ తిరుచిరాపల్లి విమానాశ్రయం. ఇది సుమారు 110 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఒకవేళ మీరు ట్రైన్‌లో వెళ్లాలనుకుంటే.. చెన్నై చేరుకున్న తరువాత తిరువారూరుకు రైల్‌లో వెళ్లడానికి అవకాశం ఉంటుంది.

## ఆర్థిక ఇబ్బందులా.. లక్ష్మీదేవి అనుగ్రహం కోసం రోజు ప్రతిరోజూ ఈ పనులు చేసి చూడండి..



లక్ష్మీ దేవి ఆశీర్వాదం పొందడానికి.. ఆమెను ప్రసన్నం చేసుకోవడానికి ప్రతి ఒకరు అనేక రకాల జ్యోతిష్య పరిహారాలను చేస్తూనే ఉంటారు. లక్ష్మీ దేవిని ప్రసన్నం చేసుకోవడానికి అనేక రకాల చర్యలు పురాణగ్రంధాల్లో పేర్కొనబడ్డాయి. కొన్ని అలవాట్లు అలవర్చుకోవడం ద్వారా లక్ష్మీదేవిని ఎలా ప్రసన్నం చేసుకోవచ్చో ఈ రోజు తెలుసుకుందాం.

హిందూ మతంలో సంపదలకు అధిదేవత లక్ష్మీదేవి. సిరి, సంపద, కీర్తి, ఆనందాన్ని అందించే దేవతగా పరిగణించబడుతుంది. అందుకనే సిరి సంపదలను ఇచ్చే లక్ష్మీ దేవి ఆరాధనకు హిందూ మతంలో ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. మత విశ్వాసాల ప్రకారం లక్ష్మీ దేవి ఆశీర్వాదం పొందిన వ్యక్తులకు సంపద, సుఖ జీవితానికి లోటు ఉండదు. లక్ష్మీ దేవి ఆశీర్వాదం పొందడానికి.. ఆమెను ప్రసన్నం చేసుకోవడానికి ప్రతి ఒకరు అనేక రకాల జ్యోతిష్య పరిహారాలను చేస్తూనే ఉంటారు. లక్ష్మీ దేవిని ప్రసన్నం చేసుకోవడానికి అనేక రకాల చర్యలు పురాణగ్రంధాల్లో పేర్కొనబడ్డాయి. కొన్ని అలవాట్లు అలవర్చుకోవడం ద్వారా లక్ష్మీదేవిని ఎలా ప్రసన్నం చేసుకోవచ్చో ఈ రోజు తెలుసుకుందాం.

**ఉదయం లేవగానే ప్రవేశ ద్వారం కడగాలి**

విశ్వాసాల ప్రకారం లక్ష్మీదేవికి పరిశుభ్రత అంటే చాలా ఇష్టం. పరిశుభ్రత ఉన్న ఇళ్లలో మాత్రమే లక్ష్మీదేవి నివసిస్తుందని నమ్ముతారు. వాస్తు శాస్త్రం ప్రకారం ఇంటి ప్రధాన ద్వారం చాలా శుభ్రంగా ఉండాలి. ఇలాంటి పరిస్థితుల్లో ప్రతిరోజూ ఉదయం నిద్రలేవగానే భగవంతుడిని స్మరించుకుని ఇంటి ముందు నీటితో శుభ్రం చేయాలి. అనంతరం ముగ్గులతో అలంకరించండి. ఇలా రోజూ చేయడం వలన లక్ష్మదేవి త్వరగా సంతోషపడుతుంది. ఆ ఇంటిలో ఎల్లప్పుడూ సంతోషం ఆనందం నెలకొంటుంది.

**ప్రధాన ద్వారం వద్ద దీపం**

ఇంటిలోని ప్రధాన ద్వారానికి ప్రత్యేక స్థానం ఉంది. కనుక ప్రతి రోజూ ఉదయం ఇంటి ముందు ముగ్గు వెయ్యడమే కాదు.. సాయంత్రం ఇంటి ప్రధాన ద్వారం వద్ద నెయ్యి దీపం వెలిగించండి. ఈ పరిహారంతో లక్ష్మి దేవి చాలా త్వరగా ప్రసన్నమవుతుంది. ఆ ఎల్లప్పుడూ సిరి సంపదలకు లోటు లేకుండా అనుగ్రహిస్తుంది.

లక్ష్మీదేవి, శ్రీ విష్ణువుకు చాలా ప్రీతికరమైనదితులసి. ఈ తులసి మొక్కను నిత్యం పూజించే ఇళ్లలో లక్ష్మీదేవి తప్పకుండా నివసిస్తుందని నమ్ముతారు. ప్రతిరోజూ ఉదయం తులసి మొక్కకు నీరు సమర్పించి సాయంత్రం నెయ్యి దీపం వెలిగించడం వల్ల ఇంట్లో సుఖ సంతోషాలు, ఐశ్వర్యం కలుగుతాయి.

వేద జ్యోతిషశాస్త్రం ప్రకారం సూర్య భగవానుడికి క్రమం తప్పకుండా అర్ఘ్యం సమర్పించే వారి ఇళ్లు ఆనందం, శ్రేయస్సు, కీర్తితో నిండి ఉంటాయి. సూర్య భగవానునికి ప్రతిరోజూ నీటిని సమర్పించడం వల్ల జాతకంలో సూర్యుని స్థానం బలపడుతుంది.నుదుటిపై కుంకుమవేద జ్యోతిష్యశాస్త్రం ప్రకారం రోజూ ఉదయం పూజ చేసిన తర్వాత కుంకుమని నుదుటిపై కుంకుమతో బొట్టు పెట్టుకోవాలి.

## పొరపాటున కూడా దీపాన్ని ఇలా వెలిగించకండి.. చేసిన పూజ ఫలితం దక్కదు



ఇంట్లో దీపం వెలిగించడం వల్ల ఇంట్లో ఉన్న నెగిటివ్ ఎనర్జీ తరిమికొట్టొచ్చని, వాస్తు దోషాలను సైతం దీపం దూరం చేస్తుందని శాస్త్ర నిపుణులు చెబుతున్నారు. దీపం వెలిగించడం వల్ల ఎన్నో రకాలుగా లాభం జరుగుతుంది. అయితే దీపం వెలిగించే సమయంలో కచ్చితంగా కొన్ని రకాల నియమాలను పాటించాల్సి ఉంటుంది. అలా కాకుండా నియమాలను పాటించకుండా దీపాన్ని వెలిగిస్తే...

హిందూ మతంలో దేవుళ్లను పూజించడంలో ఎన్ని విధానాలు అందుబాటులో ఉన్నా దీపం వెలిగించడం మాత్రం సాధారణం. దేవలయాలు మొదలు ఇంట్లో ప్రతీరోజు రెండుసార్లు దీపాన్ని వెలిగిస్తున్నారు. ధూపం, దీపం లేకుండా ఏ పూజ కూడా సంపూర్ణంగా ముగిసిందని చెప్పరు. ఇక హిందూ సంప్రదాయం శతాబ్దాల కాలం నుంచి ఆనవాయితీగా వస్తోంది.

ఇంట్లో దీపం వెలిగించడం వల్ల ఇంట్లో ఉన్న నెగిటివ్ ఎనర్జీ తరిమికొట్టొచ్చని, వాస్తు దోషాలను సైతం దీపం దూరం చేస్తుందని శాస్త్ర నిపుణులు చెబుతున్నారు. దీపం వెలిగించడం వల్ల ఎన్నో రకాలుగా లాభం జరుగుతుంది. అయితే దీపం వెలిగించే సమయంలో కచ్చితంగా కొన్ని రకాల నియమాలను పాటించాల్సి ఉంటుంది. అలా కాకుండా నియమాలను పాటించకుండా దీపాన్ని వెలిగిస్తే మంచి కంటే చెడు ఎక్కువ జరిగే అవకాశం ఉంటుంది. ఇంతకీ దీపం వెలిగించే సమయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి.? ఎలాంటి నియమాలు పాటించాలి.? లాంటి పూర్తి వివరాలు మీకోసం..

జ్యోతిష్య శాస్త్రం ప్రకారం.. నెయ్యి లేదా నూనెతో దీపాన్ని వెలిగించడం వల్ల ప్రయోజనాలు ఉన్నాయి. ఒక్కో దేవతార్చనకు ఒక్కో విధంగా దీపాన్ని వెలిగించాల్సి ఉంటుంది. ఒకవేళ నెయ్యి దీపాన్ని వెలిగిస్తే దీపం మీ ఎడమ చేతి వైపు ఉండేలా చూసుకోవాలి. ఒకవేళ నూనె దీపం వెలిగిస్తే మీ కుడి చేతి వైపు ఉండేలా చూసుకోవాలి. దీపాన్ని దేవునికి దూరంగా ఉంచకూడదు. దీపం మధ్యలో ఆరిపోకుండా తగినంత నూనె ఉండేలా చూసుకోవాలి.

కోరికలు నెరవేరాలని భగవంతుడిని ప్రార్థిస్తే నూనె దీపాన్ని వెలిగించాల్సి ఉంటుంది. ఆర్థికంగా నిలదొక్కుకోవాలంటే దుర్గమాత ముందు నెయ్యి దీపం వెలిగించాలని పండితులు చెబుతున్నారు. ఇలా చేస్తే ఆర్థికపరమైన ఇబ్బందులు తొలగిపోతాయని అంటున్నారు. శనిదేవుడిని ఆరాధించేందుకు ఆవనూనె లేదా నువ్వుల నూనెతో దీపం వెలిగిచాలి. ఏలిననాటి శని ప్రభావం ఉన్న వారు ఇలా చేస్తే సమస్యలు తగ్గుతాయి. శనివారం ఆవనూనె దీపం వెలిగించడం ద్వారా శని దోష ప్రభావం తగ్గుతుంది. హనుమంతుడిని ప్రసన్నం చేసుకోవడానికి మల్లెపూ నూనెతో దీపాన్ని వెలిగించాలి.

ఒకవేళ జాతకంలో రాహు-కేతు దోషాలు ఉన్నట్లయితే అవిసె నూనెతో దీపం వెలిగించాలని జ్యోతిష్య పండితులు చెబుతున్నారు. సాయంత్రం ఇంటి ప్రధాన ద్వారం ముందు ఆవు నెయ్యి దీపం వెలిగించడం వల్ల ఇంట్లో సుఖ సంతోషాలు, ఐశ్వర్యం కలుగుతాయి.

## ఆదివారం నాడు తులసి ఆకులను అస్సలు తుంచొద్దు.. ఎందుకో తప్పక తెలుసుకోండి..



**ఆదివారం నాడు తుసి ఆకులను అస్సలు తుంచొద్దు.. ఎందుకో తప్పక తెలుసుకోండి..**

హిందూ మతంలో తులసి మొక్కను పవిత్రంగా భావిస్తారు. తులసి మతపరమైన దృక్కోణం నుండి ప్రాముఖ్యతను కలిగి ఉండటమే కాకుండా ఆయుర్వేదంలో దాని ప్రయోజనాలను కూడా ప్రస్తావించింది. అంతేకాకుండా, హిందూమతం ప్రకారం తులసికి సంబంధించిన అనేక నియమాలను ప్రజలు తప్పక గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉంది. ఆదివారం నాడు తులసి ఆకులను అస్సతు తుంచకూడదు. మరి దీని వెనుక ఉన్న కారణాలేంటో ఇప్పుడు మనం తెలుసుకుందాం..

**మతపరమైన ప్రాముఖ్యత..**

హిందూ మత గ్రంథాలలో, తులసి ఆకు మహిమ గురించి ఎంతగానో చెప్పడం జరిగింది. దానిలోని ఒక ఆకు కూడా ఎంతో పుణ్యాన్ని కలుగజేస్తుంది. తులసి మొక్కలో లక్ష్మి దేవి నివసిస్తుందని భావిస్తారు. తులసిని రోజూ పూజిస్తే ఆ ఇంట్లో ఎప్పుడూ సుఖ సంతోషాలు ఉంటాయని నమ్ముతారు. దీంతో పాటు, ఆర్థిక సమస్యలు, ప్రతికూలత నుండి కూడా ఉపశమనం పొందుతారు.

హిందూ మతంలో తులసి మొక్కను పవిత్రంగా భావిస్తారు. తులసి మతపరమైన దృక్కోణం నుండి ప్రాముఖ్యతను కలిగి ఉండటమే కాకుండా ఆయుర్వేదంలో దాని ప్రయోజనాలను కూడా ప్రస్తావించింది. అంతేకాకుండా, హిందూమతం ప్రకారం తులసికి సంబంధించిన అనేక నియమాలను ప్రజలు తప్పక గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉంది. ఆదివారం నాడు తులసి ఆకులను అస్సతు తుంచకూడదు. మరి దీని వెనుక ఉన్న కారణాలేంటో ఇప్పుడు మనం తెలుసుకుందాం..

**ఆదివారం ఆకులు తెంచొద్దు..**

పౌరాణిక విశ్వాసాల ప్రకారం.. తులసి విష్ణువుకు చాలా ప్రీతికరమైనది. అదే సమయంలో హిందూ విశ్వాసాల ప్రకారం ఆదివారం కూడా విష్ణువుకు అంకితం చేయబడింది. ఈ కారణంగా ఆదివారం నాడు తులసి ఆకులను తుంచొద్దని పండితులు చెబుతారు.

## మీకు ఈ సంకేతాలు కనిపించాయా? ఇంట్లోకి లక్ష్మీ దేవి వస్తుందని అర్థం..!

హిందూ మతంలో లక్ష్మీదేవికి విశేష ప్రాముఖ్యత ఉంది. సిరిసంపదలకు ప్రతిరూపంగా లక్ష్మీదేవిని కొలుస్తారు. లక్ష్మీదేవి అనుగ్రహం పొందిన వ్యక్తి జీవితంలో ఆర్థిక సమస్యలన్నీ తొలగిపోతాయని విశ్వాసం. అయితే, జ్యోతిష్య శాస్త్రం ప్రకారం.. కొన్ని సంకేతాలు వ్యక్తికి కనిపించినా.. అనిపించినా.. వారి జీవితంలో మంచి రోజులు ప్రారంభం కాబోతున్నాయని అర్థం. ఇదే విషయాన్ని జ్యోతిష్య శాస్త్ర పండితులు చెబుతున్నారు. మరి లక్ష్మీ దేవి రాక ముందు ఎలాంటి సంకేతాలు కనిపిస్తాయో ఓసారి తెలుసుకుందాం..హిందూ మతంలో లక్ష్మీదేవికి విశేష ప్రాముఖ్యత ఉంది. సిరిసంపదలకు ప్రతిరూపంగా లక్ష్మీదేవిని కొలుస్తారు. లక్ష్మీదేవి అనుగ్రహం పొందిన వ్యక్తి జీవితంలో ఆర్థిక సమస్యలన్నీ తొలగిపోతాయని విశ్వాసం. అయితే, జ్యోతిష్య శాస్త్రం ప్రకారం.. కొన్ని సంకేతాలు వ్యక్తికి కనిపించినా.. అనిపించినా.. వారి జీవితంలో మంచి రోజులు ప్రారంభం కాబోతున్నాయని అర్థం. ఇదే విషయాన్ని జ్యోతిష్య శాస్త్ర పండితులు చెబుతున్నారు. మరి లక్ష్మీ దేవి రాకముందు ఎలాంటి సంకేతాలు కనిపిస్తాయో ఓసారి తెలుసుకుందాం..

**ఇలాంటి కలలు వస్తాయి..**

జ్యోతిష్య శాస్త్రం ప్రకారం.. మంచి రోజులు ప్రారంభమయ్యే ముందు సదరు వ్యక్తికి మంచి కలలు వస్తాయి. కలలో దేవుడిని చూడటం, కలలో నిధి కనిపించడం, చెట్లు, మొక్కలు, పచ్చదనం కనిపించడం జరుగుతుంది. కలలో ఇవి కనిపిస్తే.. త్వరలోనే మీ జీవితంలో మంచి రోజుల ప్రారంభానికి ప్రతీకగా పేర్కొంటున్నారు జ్యోతిష్య పండితులు.

**పచ్చని చెట్లు..**

మంచి రోజులు రావడానికి ముందు మీ ఇంట్లో చెట్లు, మొక్కలు పచ్చగా ఎదుగుతుంటాయి. ముఖ్యంగా తులసి మొక్క పచ్చగా, అందంగా కనిపిస్తుంటుంది. అదే విధంగా ఇంట్లోని అరటి చెట్లు, మనీ ప్లాంట్ కూడా పచ్చగా మారుతాయి. ఈ సంకేతం కూడా శ్రేయస్సుకు చిహ్నంగా పేర్కొంటున్నారు నిపుణులు.

**మంచి విషయాలు జరగడం..**

మీ జీవితంలో మంచి రోజులు రాబోవడానికి ముందు.. ఇంట్లో ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడుతుంది. వాతావరణం సానుకూలంగా మారడం ప్రారంభం అవుతుంది. ఒక వ్యక్తి ఏదైతే అనుకున్నాడో అది నిజం కావడం ప్రారంభమవుతుంది. అంతేకాదు.. వ్యక్తిలో సానుకూల శక్తి కూడా ప్రవహిస్తుంది. ఒక వ్యక్తి తన ఇంట్లో నల్ల చీటమ గుంపును చూసినప్పుడు, ఉదయం శంఖం ధ్వనిని విన్నప్పుడు మంచి సంకేతంగా పేర్కొంటారు.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS H-NO 1-6-155/43/45/4
NANDI NAGAR POST : MANDAL DIST : MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101